

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

వ్యవసాయం గిట్టుబాటుకాక తీవ్ర సంక్షోభవంలో ఉన్న రైతులను ఆదుకోవాలి. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన వారికి తగిన పరిహారం అందించాలి. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతు ఆత్మహత్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. కౌలు రైతులను ఆదుకోవాలి. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవడంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేయాలి. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

ఐఆర్ఆర్, ఫైబర్ నెట్ కేసుల్లో
**సీఐడీ పీటీ వారెంట్లను తోసిపుచ్చిన ఏసీబీ కోర్టు**
2

**రేవంత్ రెడ్డికి బాలకృష్ణ శుభాకాంక్షలు**
5

**చెన్నైలో అమీర్ ఖాన్, హీరో విష్ణువిశాల్ కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించిన రెస్క్యూ టీమ్**
6

## తుఫాన్ బాధితులకు..
# అన్నం కూడా పెట్టలేరా: చంద్రబాబు



- ప్రభుత్వపరంగా సన్నద్ధతా లేదు...
- బాధితులకు సాయమూ లేదు
- బాధిత ప్రాంతాల్లో పలువురితో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన టీడీపీ అధినేత
- కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండాలంటూ పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచన
- హుద్ హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో పరిహారం పెంచి సాయం చేశాం
- పెరిగిన సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నేడు పరిహారం మరింత పెంచి అందించాలి

2

తెలంగాణలో..
## రేపటి నుంచి రేవంత్ పాలన



- అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం
- రేపు ప్రమాణస్వీకారం
- మంత్రివర్గ కూర్పుపై ఢిల్లీలో మంతనాలు
- హస్తినకు వెళ్లిన రేవంత్

5

## బాధితులకు భరోసా ఇవ్వాలి
### పార్టీ నేతలు, కార్యకర్తలకు లోకేష్ పిలుపు



అమరావతి: తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు అండగా ఉండాలని టీడీపీ శ్రేణులకు పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. తుఫాన్ నష్టం అపారంగా ఉందని, ఆపద సమయంలో ప్రజలకు తెలుగు దేశం శ్రేణులు అండగా నిల వాలని లోకేష్ సూచించారు. తుఫాన్ తీవ్రతపై వారం నుంచే కేంద్ర విపత్తు సంస్థలు హెచ్చరికలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షించక పోవడం దారుణమని విమర్శించారు. తుఫాన్‌పై అప్రమత్తం చేయడంలో నూ, సహాయక చర్యలు చేపట్టడంలోనూ ప్రభుత్వం విఫలమైందని మండిప డ్డారు. ప్రజలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వరద ప్రాంతాల్లో గడుపుతున్నారని లోకేష్ అన్నారు. రాష్ట్రంలో ఏ విపత్తు వచ్చినా, అధికారంలో ఉన్నా, లేకున్నా మానవతాదృక్పథంతో సహాయం చేసేది తెలుగుదేశం పార్టీ అని లోకేష్ తెలిపారు.

# ముంచేసిన మిచౌంగ్!





- బాపట్ల వద్ద తీరం దాటిన తీవ్ర తుఫాన్
- భారీవర్షాలు, పెనుగాలులతో అల్లాడిన తీరప్రాంత జిల్లాలు
- పంటలకు తీవ్ర నష్టం
- చెరువులను తలపించిన రోడ్లు, కాలనీలు
- కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- జనజీవనం అతలాకుతలం

3

**ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాధితులకు సాయం: భువనేశ్వరి** 5

## శకునం చెప్పే బల్లి కుడితిలో పడ్డట్లుంది విజయసాయి పరిస్థితి

◆ బొండా ఉమా విమర్శ

- ట్విట్టర్లో నీతులు చెప్పే కసాయి గుట్టు విప్పేసిన ఐసీఏఐ
- క్రమశిక్షణా చర్యలపైనా స్టే తెచ్చుకున్న దిక్కుమాలిన బతుకెందుకు సాయిరెడ్డీ?

6

## శ్రీవారి అన్నప్రసాదం అధ్వాన్నం



- నాణ్యతలేని ఆహారంపై భక్తుల ఆగ్రహం పట్టించుకోని టీటీడీ
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం

6

## వరి.. వర్షార్పణం!

పంట చేతికందే దశలో నీళ్లపాలైన రైతుల ఆశలు

మిరప, పత్తి, ఉద్యాన పంటలకూ తీవ్ర నష్టం



4

హుద్ హుద్, తిత్లీ తుఫానులు వంటి విపత్తుల సమయంలో నాటి టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక జీవోలతో పరిహారం పెంచి సాయం చేసింది. తరువాత జగన్ ప్రభుత్వం వచ్చాక పరిహారంలో కోతలు వేసింది. నాటితో పోల్చుకుంటే నేడు పెరిగిన సాగు ఖర్చులు, ఇతర భారాలను దృష్టిలో పెట్టుకుని పరిహారం మరింత పెంచి ఇవ్వాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది.

| క్ర. సం | పంట, ఇతర అంశాలు | టీడీపీ హయాంలో హుద్ హుద్, తిత్లీ తుఫాను పరిహారం (హెక్టారుకు) | వైసీపీ హయాంలో పరిహారం (హెక్టారుకు) | టీడీపీ డిమాండ్లు (హెక్టారుకు) |
|---|---|---|---|---|
| 1 | వరి | రూ.20,000 | రూ.15,000 | రూ.30,000 |
| 2 | ఆక్వా కల్చర్ (హెక్టార్) | రూ.30,000 | రూ.8,200 | రూ.50,000 |
| 3 | మృతుల కుటుంబాలకు | రూ.5 లక్షలు | రూ.5 లక్షలు | రూ.10 లక్షలు |
| 4 | గాయపడిన వారికి | రూ.లక్ష | రూ.12,700 | రూ.2 లక్షలు |
| 5 | ఇళ్లు కూలిపోయిన వారికి | రూ. 4 లక్షలతో కొత్త ఇల్లు నిర్మాణం | రూ.1,80,000 మాత్రమే సాయం | రూ.1 లక్షతో పాటు ఉచితంగా ఇళ్లు మంజూరు |
| 6 | దెబ్బతిన్న ఇంటికి | రూ.10,000 ఆర్థికసాయం | దెబ్బతిన్న ఇంటికి రూ.5,200 | రూ.20,000 |
| 7 | పశువుల షెడ్డు మరమ్మతులకు | రూ.10,000 | రూ.2,100 | రూ.20,000 |
| 8 | పూర్తిగా ధ్వంసమైన పశువుల షెడ్డుకు | 2 పశువులు ఉంటే రూ.లక్ష, 4 పశువులు ఉంటే రూ.లక్షన్నర, 6 ఉంటే రూ.1,80,000 | ఎలాంటి సాయం చేయలేదు | రెండు పశువులు ఉంటే రూ.లక్ష, 4 పశువులు ఉంటే రూ.2 లక్షలు, 6 పశువులు ఉంటే రూ.3 లక్షలు |
| 9 | అరటి | రూ.30,000 | రూ.25,000 | రూ.40,000 |
| 10 | చెరకు | రూ.15,000 | రూ.15,000 | రూ.30,000 |
| 11 | పత్తి | రూ.15,000 | ఎలాంటి సాయం చేయలేదు | రూ.25,000 |
| 12 | వేరుశనగ | రూ.15,000 | రూ.15,000 | రూ.25,000 |
| 13 | జొన్న | రూ.10,000 | రూ.6,800 | రూ.15,000 |
| 14 | మొక్కజొన్న | రూ.12,500 | రూ.12,500 | రూ.15,000 |
| 15 | అపరాలు, పొద్దు తిరుగుడు | రూ.10,000 | రూ.4,000 | రూ.15,000 |
| 16 | జీడి పంట | రూ.30,000 | రూ.20,000 | రూ.50,000 |
| 17 | కొబ్బరిచెట్టుకు.. | రూ.1,500 | రూ.1,000 | రూ.3,000 |
| 18 | మామిడి | రూ.30,000 | రూ.20,000 | రూ.40,000 |
| | పడిపోయిన జీడి మామిడి, కొబ్బరి చెట్లను ప్రభుత్వమే ఉచితంగా తొలగించాలి | | | |
| 19 | తాటిచెట్టు | రూ.800 | - | రూ.2,500 |
| 20 | ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు ఆర్థిక సాయం | రూ.10,000 | ఎలాంటి సాయం చేయలేదు | రూ.25,000 |
| 21 | మరణించిన ఆవు, గేదెలకు.. | రూ.30,000 | రూ.30,000 | రూ.40,000, |
| 22 | మరణించిన గొర్రె, మేకలకు.. | రూ.3,000 | రూ.3,000 | రూ.6,000 |
| 23 | కోళ్ల పరిశ్రమ - | కోడికి రూ.150, బ్రాయిలర్ కు రూ.75 | రూ.50 | కోడికి రూ.250, బ్రాయిలర్ కు రూ.100 |
| 24 | పౌల్ట్రీ షెడ్డుకు | రూ.30,000 | సాయం లేదు | రూ.50,000 |
| 25 | వీధి వ్యాపారులకు, తోపుడు బండ్లకు | రూ.10,000 | రూ.5,000 | రూ.20,000 |
| 26 | దెబ్బతిన్న పడవలకు | రూ.లక్ష | రూ.4,100 | రూ.2 లక్షలు |
| 27 | పూర్తిగా దెబ్బతిన్న పడవలకు | రూ.6 లక్షలు | రూ.9,600 | 95 శాతం సబ్సీడీతో కొత్త పడవలు ఇవ్వాలి |
| 28 | మత్స్యకారుల వలలకు | రూ.10,000 | రూ.2,100 | రూ.25,000 |
| 29 | నూతన వలల కొనుగోలుకు | 50 శాతం సబ్సీడీ | ఎలాంటి సాయం చేయలేదు | 75 శాతం సబ్సీడీ ఇవ్వాలి |
| 30 | నూతన పడవలకు | రూ.3 లక్షల సాయం | ఎలాంటి సాయం చేయలేదు | 80 శాతం సబ్సీడీ ఇవ్వాలి |

## తుఫాన్ బాధితులకు..

# అన్నం కూడా పెట్టలేరా: చంద్రబాబు

- ప్రభుత్వపరంగా సన్నద్ధతా లేదు....బాధితులకు సాయమూ లేదు
- బాధిత ప్రాంతాల్లో పలువురితో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన టీడీపీ అధినేత
- కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండాలంటూ పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచన
- హుద్ హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో పరిహారం పెంచి సాయం చేశాం
- పెరిగిన సాగు ఖర్చులు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నేడు పరిహారం మరింత పెంచి అందించాలి

అమరావతి: తుఫాన్ బాధిత ప్రజలకు తక్షణ అవసరం అయిన ఆహారం, మంచినీళ్లు, షెల్టర్ ఇవ్వడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తుఫాన్‌పై ప్రభుత్వ సన్నద్ధతా లేదు....బాధితులకు సాయమూ లేదు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మిచౌంగ్ తుఫాను బాధిత గ్రామాలకు చెందిన కొందరు ప్రజలతో చంద్రబాబు ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వ సాయంపై ఆరా తీశారు. తమకు కనీసం భోజనం కూడా పెట్టలేదని...ప్రభుత్వ స్పందన సరిగా లేదని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు చంద్రబాబుకు చెప్పారు. తుఫాన్ ప్రభావంపై దాదాపు 12 వేల మంది పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులపై నాయకులతో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో ఉన్న నాయకుల ద్వారా పలు గ్రామాల ప్రజలతో మాట్లాడారు. వారి బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వం సాయం కోసం ఎదురు చూడకుండా...పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధిత ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. వెంటనే భోజనం, తాగునీరు అందేలా చూడాలని నేతలకు చెప్పారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు దేశం పార్టీ ప్రజల కోసం పని చేస్తుందని....ఈ కష్ట సమయంలో చేతనైన సాయం చేయటం ద్వారా ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఈ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా....చేతలు గడప దాటడం లేదని చంద్రబాబు విమర్శించారు. దీనికి క్షేత్ర స్థాయి పరిస్థితులే నిదర్శనం అని మండిపడ్డారు. ఈ స్థాయి విపత్తు అని ముందే తెలిసినా...ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలం అయ్యారని... వ్యవస్థల నిర్వీర్యం వల్లనే నేడు ఈ దుస్థితి అన్నారు.

**హుద్ హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో ప్రత్యేక జీవోలతో పరిహారం పెంచి సాయం**

విపత్తుల సమయంలో రైతులను ఆదుకోవడానికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవోలు ఇచ్చి సాయం అందించాం. హుద్ హుద్ సమయంలో జీవో నెంబర్ 9 ద్వారా, తిత్లీ తుఫాన్ సమయంలో జీవో నెంబర్ 14 ద్వారా నష్ట పరిహారం పెంచి రైతులకు అండగా నిలబడ్డాం. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం లెక్కలు వేసుకోకుండా ఉదారంగా వ్యవహరించాలి. తెలుగు దేశం హయాంలో విపత్తుల సమయంలో సాయం పెంచి ఎలా ఇచ్చిందీ....వైసీపీ ప్రభుత్వం ఎలా కోతలు పెట్టిందీ అనే విషయాన్ని నేతలకు చంద్రబాబు వివరించారు. నాటితో పోల్చుకుంటే నేడు పెరిగిన సాగు ఖర్చులు, ఇతర భారాలను దృష్టిలో పెట్టుకుని పరిహారం మరింత పెంచి ఇవ్వాలి అని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలుగు దేశం పార్టీ నేతలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

### ఐఆర్ఆర్, ఫైబర్ నెట్ కేసుల్లో

## సీఐడీ పీటీ వారెంట్లను తోసిపుచ్చిన ఏసీబీ కోర్టు

విజయవాడ: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్), ఫైబర్ నెట్ కేసుల్లో చంద్రబాబును విచారించేందుకు సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లను విజయవాడలోని ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న సమయంలోనే సీఐడీ పీటీ వారెంట్లు దాఖలు చేసింది. మంగళవారం ఈ పిటిషన్లను విచారించిన ఏసీబీ కోర్టు.. చంద్రబాబు ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారని... అందువల్ల పీటీ వారెంట్లకు విచారణ అర్హత లేదని స్పష్టం చేసింది.

# ముంచేసిన మిచౌంగ్!

అమరావతి: తీవ్ర తుఫాన్ మిచౌంగ్ బాపట్ల సమీపంలో తీరాన్ని తాకింది. మంగళవారం మధ్యాహ్నం 12.30 గంటలకు తీరాన్ని తాకిన తుఫాన్ సాయంత్రం 4 గంటకు పూర్తిగా తీరాన్ని దాటినట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. మిచౌంగ్ తీరం దాటిన తర్వాత సాయంత్రానికి బలహీనపడి సాధారణ తుఫాన్‌గా, అనంతరం అర్ధరాత్రికి వాయుగుండంగా మారింది. తుఫాన్ ప్రభావంతో మంగళవారం తీరప్రాంత జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. బుధవారం ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్రలో సాధారణ వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది.

తుఫాన్ తీరం దాటుతున్న సమయంలో బాపట్ల తీర ప్రాంతంలో భారీ ఈదురుగాలులతో వర్షం కురిసింది. సముద్రంలో అలలు సుమారు 2మీటర్ల మేర ఎగసిపడ్డాయి. కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో అలలు ఎగసిపడటంతో ఇళ్లు కోతకు గురయ్యాయి. గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీశాయి. దీంతో ఎక్కడకక్కడ చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. వాన, గాలులతో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, బాపట్ల జిల్లాల్లో పలుచోట్ల విద్యుత్తు సరఫరా నిలిచింది.

తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా పలు తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు ముంచెత్తాయి. ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. తిరుపతి జిల్లా చిట్టేడులో అత్యధికంగా 38 సెం.మీ., నెల్లూరు జిల్లా మనుబోలులో 36.8 సెం.మీ., తిరుపతి జిల్లా అల్లంపాడులో 35 సెం.మీ వర్షపాతం నమోదైంది. చిల్లకూరులో 33 సెం.మీ, నాయుడుపేటలో 28.7 సెం.మీ, ఎడ్గలి 24 సెం.మీ, బాపట్ల 21 సెం.మీ, మచిలీపట్నం 14.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో చాలా చోట్ల 10సెం.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఉత్తర కోస్తా జిల్లాల్లోనూ చాలా చోట్ల మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో 24 గంటలపాటు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు వర్ష సూచనలు ఉన్నాయి. నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్ సెంటర్లో తుపాను ప్రభావంతో వీచిన ఈదురుగాలులకు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. సమాచారం అందుకున్న ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని చర్యలు చేపట్టారు. తుఫాన్ ప్రభావంతో బాపట్ల జిల్లా సూర్యలంక తీరంలో అలలు ఎగసిపడ్డాయి. సముద్రం 20 మీటర్లు ముందుకు వచ్చింది. అక్కడి తుపాను రక్షిత భవనంలో స్థానిక గిరిజనులకు పునరావాసం కల్పించారు. వర్షం, గాలుల తీవ్రతకు సూర్యలంక బీచ్ పోలీస్ అవుట్ పోస్ట్ కూలిపోయే స్థితిలో ఉంది. సోమవారం నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బాపట్ల పట్టణంలో రోడ్లపై వరదనీరు మోకాళ్ల లోతు వరకు చేరింది. రోడ్లపై చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలో భారీ వర్షాలకు ఎక్కడకక్కడ రహదారులు, కాలనీలు జలమయమయ్యాయి. ఆర్టీసీ డిపో, లూథరన్ గ్రౌండ్, బ్యాంకు కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మెంటే వారి తోట, దుర్గాపురం ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆయా మార్గాల్లో ప్రయాణించడానికి వాహనదారులు నానా అవస్థలు పడ్డారు. భీమవరం- తాడేపల్లిగూడెం రహదారిలో గరగపర్రు వద్ద వర్షపు నీరు నిలిచిపోవడంతో భారీ వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. జిల్లాలో మంగళవారం ఉదయానికి 55.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 43.9 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదయింది. మంగళవారం ఉదయం ఆకివీడులో అత్యధిక వర్షపాతం 139.2 మిల్లీమీటర్లు నమోదయింది. కాళ్లలో 135.2 నమోదు కాగా అత్యాల్పంగా తణుకులో మూడు పాయింట్ నాలుగు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.

చెన్నై నగరంతో పాటు.. తిరుపతి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఇప్పటికే వందల గ్రామాలు అతలాకుతలం అయ్యాయి. రహదారులపైకి నీరు చేరడంతో రాకపోకలు స్తంభించాయి. చెట్లు నేలకూలాయి. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.

### నీటమునిగిన తిరుపతి, నెల్లూరు జిల్లాలు

తుఫాన్ ప్రభావంతో.. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో రెండు రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో రైల్వే అండర్‌పాస్ వద్ద నడుంలోతు నీరు నిలిచింది. పలు కాలనీల్లోనూ మోకాల్లోతు నీరు చేరింది. ఇళ్లలోకి నీరు చేరడంతో నిత్యావసరాలు, వస్తువులు తడిసిపోయాయి. సైదాపురం మండలంలో కైవల్యనది ఉధృతంగా ప్రవహిస్తోంది. నెల్లూరులోనూ పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. నెల్లూరు నుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే సుమారు 100 బస్సులను రద్దు చేశారు.

### నదులకు భారీగా వరద..

తిరుపతి జిల్లాలో కాళంగి, మల్లెమడుగు, స్వర్ణముఖి నదులకు భారీగా వరదనీరు చేరింది. గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. కోట, శ్రీకాళహస్తి, ఏర్పేడు, వాకాడు తదితర ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. తిరుమల ఘాట్‌రోడ్డులోనూ కొన్నిచోట్ల చెట్లు కూలగా.. వెంటనే తొలగించారు. శ్రీకాళహస్తిలోని ప్రాజెక్టు వీధిలో వందేళ్లనాటి చెట్టు కూలింది.

**- బాపట్ల వద్ద తీరం దాటిన తీవ్ర తుఫాన్**
**- భారీవర్షాలు, పెనుగాలులతో అల్లాడిన తీరప్రాంత జిల్లాలు**
**- పంటలకు తీవ్ర నష్టం**
**- చెరువులను తలపించిన రోడ్లు, కాలనీలు**
**- కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు**
**- జనజీవనం అతలాకుతలం**



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట టోల్ ప్లాజా సమీపంలోని గోకులకృష్ణ ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద కాళంగా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై నాలుగు అడుగుల మేర నీటిమట్టంతో వరద ప్రవహిస్తుండటంతో పోలీసులు రహదారిని మూసివేశారు. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సమీపంలోని రాజీవ్ నగర్ వద్ద జగనన్న కాలనీలో ఇళ్ల మధ్య వరద నీరు ఏరులా మారింది.

### రవాణా వ్యవస్థపై ప్రభావం



పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మిచౌంగ్ తీవ్ర తుఫాన్ ఎఫెక్ట్ రవాణా వ్యవస్థ పై భారీగా పడింది. వినమానయానం తో పాటు రైల్వే పై కూడా తూఫాన్ ప్రభావం పడింది. ఇప్పటికే పలు విమానాశ్రయాలు నీటితో నిండిపోవడం తో వైజాగ్ నుంచి వెళ్లే పలు విమానాలను అధికారులు రద్దు చేశారు. రైల్వే వ్యవస్థపై కూడా తుఫాన్ ఎఫెక్ట్ పడింది.

దీని కారణంగా సుమారు 150 రైళ్లు అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించారు. కాచిగూడ- చెంగల్పట్టు, హైదరాబాద్- తాంబరం, సికింద్రాబాద్- కొల్లాం, సికింద్రాబాద్- తిరుపతి, లింగంపల్లి- తిరుపతి, సికింద్రాబాద్- రేపల్లె, కాచిగూడ- రేపల్లె, చెన్నై- హైదరాబాద్, సికింద్రాబాద్- గూడూరు, సికింద్రాబాద్-త్రివేంద్రం

స్టేషన్ల మధ్య నడిచే రైళ్లు పూర్తిగా రద్దు చేశారు. మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలిపారు. అత్యవసరమైన ప్రయాణాలు ఉంటే తప్ప మిగతా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని అధికారులు సూచించారు.

### తిరుమలపైనా తుఫాన్ ప్రభావం.. ఘాట్ రోడ్లలో ఆంక్షలు

భారీ వర్షాల కారణంగా భక్తుల భద్రతా దృష్ట్యా తిరుమల ఘాట్ రోడ్డు మార్గంలో ఆంక్షలు విధించారు. వర్షాల కారణంగా రెండు ఘాట్ రోడ్లలో పొగ మంచు దట్టంగా కమ్ముకుంది. దీంతో వాహన రాకపోకులకు అంతరాయం కలుగుతోంది. ద్విచక్ర వాహనదారులు ముందున్న వాహనాలు సరిగా కనపడక ఇబ్బందులకు గురవుతున్నారు. తద్వారా వాహనాలు, ప్రయాణికులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వర్షాలు తగ్గి సాధారణ స్థితి వచ్చేంత వరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలను ఉదయం 6 నుండి సాయంత్రం 8 వరకు మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకున్నారు.

### తిరుమలలో భక్తుల ఇబ్బందులు

భారీ వర్షాల కారణంగా తిరుమలలో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం శ్రీవారి దర్శనానికి వచ్చిన తిరుపతికి చెందిన భక్తుడు జారి కిందపడటంతో కాలు విరిగింది. కొండపై ఉన్న అతిథిగృహాలు, రెండు ఘాట్ రోడ్లు, పాపవినాశనం రోడ్డు, శ్రీవారి మెట్టుమార్గంలో పలుచోట్ల భారీ చెట్లు కూలడంతో రాకపోకలకు కాసేపు అంతరాయం కలిగింది. పాపవినాశనం, శ్రీవారిమెట్టు, కపిలతీర్థం. జాపాలి మార్గాలను తితిదే మూసివేసింది. ఘాట్రోడ్లలో ద్విచక్రవాహనదారులకు పరిమితులు విధించారు. తిరుమలలోని జలాశయాలు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువయ్యాయి.

### పునరావాస శిబిరాలు

తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో 211 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. 10 వేల మందిని పునరావాస శిబిరాలకు తరలించారు. ప్రభుత్వం తుఫాన్ సహాయ చర్యల కోసం 11 జిల్లాలకు 20 కోట్ల నిధులను విడుదల చేసింది. విపత్తుల నిర్వహణశాఖ 4కోట్ల మందికి మొబైల్స్‌కు అలర్ట్ మెసేజ్‌లు పంపారు. ప్రజలను రక్షించేందుకు పలు కేంద్రాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు మోహరించారు. కృష్ణా, ప్రకాశం జిల్లాలకు ఒక్కోటి, నెల్లూరు, బాపట్ల జిల్లాలకు రెండేసి ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు తరలించారు. కృష్ణా, తిరుపతి, బాపట్ల జిల్లాలకు ఒక్కోటి, నెల్లూరు జిల్లాకు 3 ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు తరలించారు. ఇప్పటివరకు 25 మండలాలు, 54 గ్రామాలు, 2 పట్టణాలపై అధిక ప్రభావం ఉంది.

### 300 మంది విద్యార్థులకు తప్పిన ప్రమాదం

ఉమ్మడి నెల్లూరు జిల్లా దొరవారిసత్రంలో తప్పిన పెను ప్రమాదం తప్పింది. 300 మంది విద్యార్థులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నాగులగుంట చెరువుకు గండిపడి వరద ముంచెత్తి కేజీబీ విద్యాలయాన్ని చుట్టుముట్టింది. దీంతో విద్యార్థులు ప్రాణభయంతో కేకలు వేశారు. స్పందించిన స్థానికులు, అధికారులు విద్యార్థులను ట్రాక్టర్ల ద్వారా బయటకు తీసుకువచ్చారు.

### ఇళ్లపై కూలిన పరంజా



విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులోని భానునగర్‌లో పెను ప్రమాదం తప్పింది. నిర్మాణంలో ఉన్న భవనానికి ప్లాస్టరింగ్ చేసేందుకు కట్టిన పరంజా కూలిపోయింది. తుఫాన్ ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులతో ఈ ఘటన చోటుచేసుకుంది. సుమారు ఐదంతస్తుల పైనుంచి పరంజా కిందకి జారిపోయింది. దీంతో పరంజాకు సంబంధించిన ఐరన్ రాడ్లు పడి ఐదు ఇళ్లు దెబ్బతిన్నాయి. ఒక ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఐరన్ రాడ్లు పడే సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

### కాకినాడ జిల్లాలో సుడిగాలి బీభత్సం

### జాతీయ రహదారి పక్క నుంచి దూసుకొచ్చిన వైనం




కాకినాడ: అమెరికాలో భూమిపై నుంచి ఆకాశం వరకు సుడులు తిరుగుతూ తీవ్ర విధ్వంసం సృష్టించే టోర్నడోల గురించి తెలిసిందే. తాజాగా, మిచౌంగ్ తీవ్ర తుపాను ఏపీ తీరాన్ని అల్లకల్లోలం చేస్తున్న సమయంలో... కాకినాడ జిల్లాలో టోర్నడో తరహా సుడిగాలి బీభత్సం సృష్టించింది. గండేపల్లి మండలం మల్లేపల్లి వద్ద జాతీయ రహదారి పక్క నుంచి ఈ సుడిగాలి దూసుకువచ్చింది. రహదారిపై వెళుతున్న వాహనాలు సైతం ఈ సుడిగాలి ధాటికి కుదుపులకు లోనయ్యాయి. ఆ తర్వాత రహదారి దాటిన సుడిగాలి పెట్రోల్ బంకు పక్క నుంచి వెళుతూ సమీపంలోని కొబ్బరి తోటపైనా ప్రతాపం చూపించింది. సుడిగాలి ధాటికి కొబ్బరి చెట్లు చెల్లాచెదురయ్యాయి. సుడిగాలి ప్రచండవేగం చూసి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు.

చైతన్యరథం

# వరి.. వర్షార్పణం!

**పంట చేతికందే దశలో నీళ్లపాలైన రైతుల ఆశలు**



అమరావతి: ఈదురుగాలులు, భారీ వర్షాల ధాటికి అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. లక్షల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మిరప, పత్తి, పండ్లతోటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లోనూ తుఫాన్ ప్రభావం కనిపించింది. వరి, పొగాకు, పసుపు, అరటి పంటలు దెబ్బతిన్నాయి. అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంలో వేలాది అరటిచెట్లు నేలకొరిగాయి. తీర ప్రాంత జిల్లాల్లో కోతకు సిద్ధంగా ఉన్న లక్షల ఎకరాల్లో వరి నేలవాలింది. వర్షాలు, గాలుల తీవ్రత పెరిగితే పంట పూర్తిగా నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సోమవారం తెల్లవారుజాము నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ముఖ్యమంత్రి ఆదేశించినా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేయలేదు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 60వేల టన్నుల ధాన్యం రహదారులపైనే ఉంది. వర్షం కారణంగా.. వేల ఎకరాల్లో పంట నేలకొరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో 4 వేల టన్నుల పంట రోడ్లపై టార్పాలిన్ల కింద ఉంది. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కడ చూసినా రహదారుల పక్కన కుప్పలు పోసిన ధాన్యం కనిపిస్తోంది. వర్షం కారణంగా తీసుకోలేమని మిల్లర్లు చేతులెత్తేస్తున్నారు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సాగుచేసిన వరిలో 60% కోతలు పూర్తికాగా 40% నూర్పిళ్లు జరిగాయి. కోత కోసిన ధాన్యంలో 20% కూడా తరలించలేదు. చాలావరకు పొలాల్లో, రహదారులపైనే ఉంది. పలు మండలాల్లో పంటలు నేలవాలిపోయాయి. టార్పాలిన్లు కప్పినా... నీరు చేరి ధాన్యం తడిసిపోయింది. 'తుపాను ముంచుకొస్తోందంటూ సంచుల కోసం ఆర్బీకేలకు వెళ్లినా తేమ 15% లోపుంటేనే ఇస్తామంటూ సతాయించారు. టార్పాలిన్ల కిందనుంచి వర్షం నీరు చేసి ధాన్యం తడిసిపోతోంది' అని తణుకు మండలం: మండపాక రైతు నాగేశ్వరరావు ఆవేదన వెలిబుచ్చారు. భారీ వర్షాలకు ఎక్కడికక్కడ వరిచేలు, ధాన్యం రాశులు, రహదారులు, కాలనీలు, జలమయమయ్యాయి. చేతికొచ్చిన వరిపంట రెండు రోజులుగా వర్షానికి తడుస్తూ వరి కంకులు బరువెక్కి వరిచేలు ఈదురుగాలులకు నేలమట్టమవుతున్నాయి. పడిపోయిన చేలపైకి వర్షం నీరు చేరడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. ఇప్పటికే ఎకరాకి రూ.30,000 వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు పంటను గట్టుకు చేర్చుకునే తరుణంలో కురుస్తున్న వర్షాలతో తాము తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకోడేరు, ఆకివీడు, కాళ్ళ, ఉండి, పాలకొల్లు, నరసాపురం, వీరవాసరం మండలాల్లో వరిచేలు వర్షాలకు దెబ్బతింటున్నాయి, ధాన్యం రాశులు అడుగుభాగానికి వర్షం నీరు చేరుతుండటంతో రైతులు నీటిని బయటికి పంపేందుకు చర్యలు చేపట్టారు.



### పనలపై కొంత.. కుప్పలుగా కొంత

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కురుస్తున్న వానలకు వరి రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు. దివిసీమలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరితో పాటు ఇతర పంటలు నీట మునిగాయి. బస్తాల్లోని ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవనిగడ్డ ప్రాంతంలో 5వేల ఎకరాల్లో వరి నేలవాలింది. పెనమలూరు, పామర్రు నియోజకవర్గాల్లో కళాల్లోని ధాన్యాన్ని గోదాములకు తరలిస్తున్నారు. వర్షం నుంచి కాపాడుకుందామంటే. రైతుల దగ్గర టార్పాలిన్లు లేవు.

గుంటూరు జిల్లాలో వట్టిచెరుకూరు, తాడికొండ, దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, పొన్నూరు మండలాల్లో పలుచోట్ల వరి నేలవాలింది. తడిసి



మొలకెత్తుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

బాపట్ల జిల్లాలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అప్పికట్లలో వేలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. భారీ వర్షాలతో బాపట్ల పరిధిలోని నల్లమడ, పేరలి కాలువలు ఉధృతతంగా ప్రవహిస్తున్నాయి. కర్లపాలెంలో పచ్చిమిర్చి, కొరిసపాడులో పొగాకు పంటలు నీటమునిగాయి.

వైఎస్ఆర్ జిల్లాలోని పలు మండలాల్లో సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. పలు గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. స్వల్ప విస్తీర్ణంలో వరి, వందల ఎకరాల్లో మొక్కజొన్న, వేల ఎకరాల్లో మిర్చి, పొగాకు, పసుపు, మినుము, ఉలవ పంటలు దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. చేతికందే దశలో పంటలకు నష్టం వాటిల్లడంతో రైతులు తల్లడిల్లుతున్నారు..

### మెట్టపంటలపైనా.. వాన పిడుగు

మెట్ట పంటలపైనా తుపాను ప్రభావం చూపిస్తోంది. ప్రకాశం జిల్లాలోని పొగాకు, మిర్చి, మొక్కజొన్న రైతుల్లో తీవ్ర అలజడి నెలకొంది. మొక్కజొన్న రైతులు అయినకాడికి పంటను అమ్ముకుంటున్నారు. వర్షాలకు మొక్కజొన్న తడిసింది. వారం కిందట క్వింటాల్ రూ.2200 నుంచి రూ.2900 పలికింది. తడవడంతో ఇప్పుడు రూ.2వేలకు అడుగుతున్నారని ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం కేవీపాలేనికి చెందిన గోనుగుంట వెంకటేశ్వర్లు వాపోయారు. తిరుపతి జిల్లాలో వందల ఎకరాల్లో వేరుశెనగ పంట దెబ్బతిన్నది. గాలుల ధాటికి అరటి, బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి. వేల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. ఒకటి రెండు రోజుల్లో నీరు బయటకు పోకుంటే నష్టమే. సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ మండలాల్లోని పొలాల్లో ఇసుకమేట వేసింది. నగరిలో పూలతోటల్లోకి నీరు చేరింది. ఎన్టీఆర్ జిల్లాలో తీతకు సిద్ధంగా ఉన్న పత్తి నల్లబారే ప్రమాదం ఉంది. ప్రస్తుతానికి ఇబ్బంది లేకున్నా.. వాన, గాలుల తీవ్రత పెరిగితే మిరప పైరు దెబ్బతింటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# తుఫాన్ సన్నద్ధత ఇదా?



**- వాతావరణ శాఖ ముందునుంచే హెచ్చరిస్తున్నా కదలని ప్రభుత్వం**

**- ధాన్యం కొనుగోలుకు మీనమేషాలు లెక్కించిన వైనం**

**- చేతికొచ్చిన ధాన్యం తడవకుండా కాపాడుకోలేక రైతుల అగచాట్లు**

**- చేలో పంట కళ్లముందే నీటిపాలు**

అమరావతి: తుఫాన్ విరుచుకు పడుతుందని తెలిస్తే.. ఏ ప్రభుత్వమైనా ముందు నుంచే సహాయ చర్యలపై దృష్టిసారిస్తుంది. ప్రాణ, ఆస్తి, పంట నష్టాన్ని తగ్గించడంపై శ్రద్ధ పెడుతుంది. అయితే జగన్‌రెడ్డి నాయకత్వంలోని వైకాపా సర్కారుకు మాత్రం.. తుఫాన్ ముంచుకొచ్చేసి తీరం దాటడానికి ఒకటి, రెండు రోజుల ముందే ఇవన్నీ గుర్తొస్తాయి. ప్రభుత్వం రంగంలోకి దిగేసరికి రైతుల కష్టం మొత్తం నీళ్లపాలయింది. వరి పండించిన రైతులు పెట్టుబడి కూడా చేతికి రాక నష్టపోయే దుస్థితి దాపురించింది.

ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు సక్రమంగా అందకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ఆయిల్ ఇంజన్ల ద్వారా నీరు తోడి ఏదో విధంగా రైతులు పంటలు కాపాడుకున్నారు. పండించుకున్న పంట చేతికందే సమయంలో తుఫాన్ విరుచుకుపడటంతో రైతుల స్థితి అగమ్యగోచరంగా మారింది. పండించిన పంట కళ్ల ముందే నీళ్లపాలవుతోంది. కోతకోసి ధాన్యం చేతికొచ్చిన రైతులది మరో వ్యథ. రైతుల దగ్గర ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం చేసిన జాప్యం కారణంగా చేతికొచ్చిన ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవటం రైతులకు శక్తికి మించిన పనిగా మారింది. సరిపడా గోతాలు ప్రభుత్వం సరఫరా చేయలేకపోయింది. పోనీ యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయించిందా అంటే.. అదీ లేదు.

రైతుల దగ్గరున్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి ఆదుకోవాలనే ఆలోచన కొరవడింది. తేమ శాతంతో పనిలేకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని సీఎం జగన్ తీరిగ్గా ఆదివారం మధ్యాహ్నం ఆదేశాలిచ్చారు. అదేదో వారం ముందే చెబితే రైతులకు న్యాయం జరిగేది, ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, బాపట్ల జిల్లాల్లో చాలాచోట్ల కుప్పలు పోసిన ధాన్యం, వాటిపై పరదాలు కప్పి కాపాడుకునేందుకు పాట్లు పడుతున్న రైతులే కనిపిస్తున్నారు. మొత్తమ్మీద కుప్పలుగా పోసిన ధాన్యం 10 లక్షల టన్నులు ఉంటుందని అంచనా.

అండమాన్ దీవుల సమీపంలో గత నెలలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా, పెను తుఫాన్‌గా మారి మంగళవారం తీరం దాటింది. దీని తీవ్రత అధికంగా ఉంటుందని.. తీవ్ర తుపానుగా మారుతుందని వాతావరణశాఖ గత ఆదివారం ప్రకటించింది. వాతావరణశాఖ చాలా ముందునుంచే హెచ్చరిస్తున్నా ప్రభుత్వం వెంటనే స్పందించలేదు. పైగా రైతుల దగ్గరున్న పంట కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం.. తన బాధ్యతను విస్మరించింది. ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉందని, ఆరబెట్టి తీసుకురావాలని ఆర్బీకేల ద్వారా సతాయించింది. నిబంధనల ప్రకారం 17 శాతం తేమ ఉందని రైతులు మొత్తుకున్నా, 15 శాతం తేమ ఉంటేనే తీసుకుంటామని వేధించారు. అధిక శాతం రైతులు బస్తా ధాన్యాన్ని మద్దతు ధర కంటే రూ.200-300 తక్కువకు అమ్ముకున్నారు. ఒక్కో రైతు ఎకరానికి రూ.10 వేలకు పైగా నష్టపోయారు. వర్షం కురిస్తే దాన్యం తడుస్తుందనే భయంతో దక్కిన ధరకు తెగనమ్ముకున్నారు.

### ముంచేసే ముందురోజు.. ప్రత్యేకాధికారుల నియామకమా?

తుపాను ముంచేసే ముందురోజు వరకూ.. వివిధ జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలనే ఆలోచనే ప్రభుత్వానికి రాలేదు. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో మూడు రోజులుగా వర్షాలు కురుస్తూ.. పల్లపు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. అయినా ప్రభుత్వంలో చలనం రాలేదు. మంగళవారం మధ్యాహ్నం తీరం దాటుతుందంటే 8 జిల్లాలకు ప్రత్యేక అధికారుల్ని నియమిస్తున్నామని సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వం ప్రకటించింది. అమరావతి నుంచి తమకు కేటాయించిన జిల్లాలకు వారు చేరుకునేసరికే సాయంత్రం అవుతుంది. అక్కడకు వెళ్లాక.. పరిస్థితుల్ని అవగాహన చేసుకునేదెప్పుడు? సహాయ చర్యలపై దృష్టి పెట్టేదెప్పుడు? కనీసం రెండు, మూడు రోజుల ముందైనా ఈ ఉత్తర్వులు ఇవ్వాలనే విజ్ఞత సర్కారుకు లేకపోయింది.

చైతన్యరథం

# ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బాధితులకు సాయం: భువనేశ్వరి



మిచౌంగ్ తుఫాన్ కలిగించిన నష్టం ఆవేదన కలిగిస్తోందని నారా భువనేశ్వరి అన్నారు. పెద్ద ఎత్తున ప్రజల ఆస్తి, పంట నష్టం బాధ కలిగిస్తోంది. చేతికొచ్చిన పంట నీటి పాలైన రైతన్నల బాధ వర్ణనాతీతం. తీవ్ర తుఫాన్ తాకిడికి నిలువ నీడలేక, ఆహారం అందక పేద ప్రజలు ఇబ్బందులు పడటం బాధాకరం. ఎప్పుడు విపత్తు వచ్చినా సాయం చేయడంలో ముందుండే ఎన్టీఆర్ ట్రస్ట్ ఈ సారి కూడా తన వంతు సాయానికి సిద్ధమైంది. సాధ్యమైనంత త్వరగా ఆపన్నులకు ట్రస్ట్ ద్వారా సాయం చేస్తాం. చేతనైన సాయంతో ఊరట కల్పిస్తాం. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు బాధల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి ముందుకు రావాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

# రేవంత్ రెడ్డికి.. బాలకృష్ణ శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర ద్వితీయ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్ రెడ్డికి టీడీపీ నాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నాందమూరి బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవ పరమావధిగా రాజకీయాల్లో అంచెలంచెలుగా రేవంత్ రెడ్డి ఎదిగారని ఒక ప్రకటనలో బాలకృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా వారి ఆకాంక్షను నేరవేర్చాలని, అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు పోవాలని ఆశించారు. ముఖ్యమంత్రిగా తనదైన మార్క్ పాలనతో తెలంగాణ ప్రజల హృదయాల్లో రేవంత్ చెరగని ముద్ర వేయాలని ఆకాంక్షించారు.

# తెలంగాణలో రేపటి నుంచి రేవంత్ పాలన..

**- అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం**
**- రేపు ప్రమాణస్వీకారం**
**- మంత్రివర్గ కూర్పుపై ఢిల్లీలో మంతనాలు**
**- హస్తినకు వెళ్లిన రేవంత్**

హైదరాబాద్,చైతన్యరథం: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేతగా అనుముల రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల కార్య దర్శి కేసీ వేణుగోపాల్ విలేకరుల సమావేశంలో రేవంత్ పేరును వెల్లడిం చారు. అదే విధంగా రేపు(గురువారం) రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని కూడా ప్రకటించారు. సీఎం పదవి కోసం రేసులో ఉన్న మాజీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను పక్కన కూర్చొపెట్టుకొనే రేవంత్‌రెడ్డి పేరు ప్రకటించడం విశేషం. ఇక మంత్రివర్గం కూర్పుపై ఢిల్లీలో మంతనాలు జరుగుతున్నాయి. ఇప్పటికే భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీలో ఉండగా రేవంత్‌రెడ్డికి కూడా అధిష్టానం నుండి పిలుపురావడంతో మంగళవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. డిప్యూటీ ముఖ్యమంత్రి పదవులు ఎన్ని ఉండాలి, ఎవరెవ్వరికి ఇవ్వాలి, మంత్రులుగా ఎవరిని తీసు కోవాలనే అంశాలపై మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం చర్చించి సాయంత్రానికి జాబితాను ప్రకటించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు గురువారం ఉదయం 10 గంటలకు పూర్తిస్థాయిలోనే మంత్రివర్గం కూడా ప్రమాణస్వీకారం చేయనుంది. కాగా ఫలితాలు వచ్చిన ఆదివారం రోజే సీఎంగా రేవంత్‌రెడ్డి పేరును అధిష్ఠానం ఖరారు చేసినట్లు వార్తలు వచ్చా యి. ఏకవాక్య తీర్మానం ద్వారా కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా నిర్ణయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు అప్పగించారు. అయినప్పటికీ కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై ఎమ్మెల్యేల అభిప్రాయం కోరగా 64 మందిలో 54 మంది రేవంత్‌రెడ్డికే మద్దతిచ్చినట్లు తెలిసింది. అయితే ముఖ్యమంత్రి పదవికి తమ పేర్లను కూడా పరిశీలించాలని భట్టివిక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధిష్ఠానాన్ని కోరడంతో వారిని ఢిల్లీకి పిలిపించి మాట్లాడారు. వారితో చర్చల అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీ



సమావేశమై చర్చించారు. రేవంత్ పేరునే రాహుల్ గాంధీ ప్రతిపాదించగా అందుకు మిగిలిన ఇద్దరు కూడా అంగీకారం తెలిపారు. ఆ తర్వాత వేణుగోపాల్ విలేకరుల సమావేశం పెట్టి రేవంత్ పేరును ప్రకటించారు.

### వడివడిగా కాంగ్రెస్ అడుగులు

సీఎం అభ్యర్థిని ప్రకటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ చాలా వేగంగా స్పందించింది. ప్రాంతీయ పార్టీలయితే ఆ పార్టీ అధినేతలే సీఎం అభ్యర్థులుగా ఉంటారు కాబట్టి వెంటనే తేలిపోతుంది. కానీ జాతీయ పార్టీల్లో అలా కాదు. ఫలితాలు వచ్చిన తర్వాత సీఎం అభ్యర్థిని ప్రకటించడానికి కొద్ది రోజుల సమయం తీసుకుంటారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరిస్తారు. దానిపై పార్టీ అధిష్ఠానం నిరణయం తీసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణాతోపాటు ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో గెలిచిన బీజేపీ తమ సీఎం అభ్యర్థుల విషయంలో ఇప్పటివరకు ఎటువంటి కసరత్తు ప్రారంభించలేదు. కానీ కాంగ్రెస్ మాత్రం వేగంగా అడుగులు వేసింది. ఫలితాలు వచ్చిన రోజునే ప్రమాణస్వీకారం చేయించాలనే ఆలోచన చేసింది. తమకు సీఎం అవకాశం ఇవ్వాలని ఒకరిద్దరు కోరడంతో వారికి సర్దిచెప్పేందుకు మరొక రోజు మాత్రమే సమయం తీసుకుంది. ఫలితాలు వచ్చిన రెండురోజుల్లోనే సీఎం పేరును ప్రకటించింది. ఇదే స్పీడ్‌లో మంత్రివర్గాన్ని కూడా నిర్ణయించనుంది. మంగళవారం రాత్రి ఢిల్లీ వెళ్లిన రేవంత్‌రెడ్డితో చర్చల అనంతరం మంత్రివర్గ జాబితాను వెల్లడించే అవకాశముంది.

### ఎస్ఐ ఫలితాలు విడుదల చేసుకోవచ్చు

# మధ్యంతర ఉత్తర్వులు ఎత్తేసిన హైకోర్టు

అమరావతి: ఏపీలో ఎస్సై నియామకాలపై గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఎత్తి వేసింది. ఫలితాలను విడుదల చేసుకోవచ్చని రిక్రూట్‌మెంట్ బోర్డును న్యాయస్థానం ఆదేశించింది. ఎస్సై నియామకాల్లో ఎత్తు, కొలతల అంశంలో అవకతవకలు జరిగాయంటూ అభ్యర్థుల తరపున న్యాయవాది జడ శ్రవణ్ పిటిషన్

దాఖలు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 56 వేల మంది దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యారని..వారిలో సరిపడా ఎత్తు లేరని 5 వేల మంది అభ్యర్థులను తిరస్కరించారని శ్రవణ్ కోర్టుకు తెలిపారు. అయితే, తిరస్కరణకు గురైన అభ్యర్థులందరూ 2019లో క్వాలిపై అయినట్లు ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

ఈ నేపథ్యంలో ఎత్తు అంశంలో అభ్యంతరం తెలిపిన అభ్యర్థులకు న్యాయస్థానం నియమించిన సభ్యుల సమక్షంలో ఎత్తు కొలతల పరీక్షలు నిర్వహించారు. నియామక బోర్డు తీసుకున్న కొలతలు, బృందం సమక్షంలో తీసిన కొలతలు సరిపోలినట్లు గుర్తించారు. దీంతో అభ్యర్థుల పిటిసన్‌ను




హైకోర్టు తోసిపుచ్చింది. ఫలితాలు విడుదల చేసుకోవచ్చని రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, 2019లో ఎత్తు అంశంలో అర్హత సాధించిన అభ్యర్థుల మెడికల్ సర్టిఫికెట్లను పునఃపరిశీలన చేయాలని బోర్డును ధర్మాసనం ఆదేశించింది.

### ఐఆర్ఆర్, ఫైబర్ నెట్ కేసుల్లో

# సీఐడీ పీటీ వారెంట్లను తోసిపుచ్చిన ఏసీబీ కోర్టు

విజయవాడ: అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్), ఫైబర్ నెట్ కేసుల్లో చంద్రబాబును విచారించేందుకు సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లను విజయవాడలోని ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబు జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న సమయంలోనే సీఐడీ పీటీ వారెంట్లు దాఖలు చేసింది. మంగళవారం ఈ పిటిషన్లను విచారించిన ఏసీబీ కోర్టు.. చంద్రబాబు ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారని... అందువల్ల పీటీ వారెంట్లకు విచారణ అర్హత లేదని స్పష్టం చేసింది.

# ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురు

### ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేయాలని ఆదేశం

అమరావతి: ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజు నియంత్రణ మండలి ఫీజులు ఖరారు చేసిన ప్రక్రియను ధర్మాసనం తోసిపుచ్చింది. ఇంజనీరింగ్ కళాశాలల ఖర్చులలో భాగంగా కమిషన్ విధించిన పరిమితులు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. కమిషన్ కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే ఇలాంటి చట్ట వ్యతిరేక ప్రక్రియను చేసిందని న్యాయస్థానం పేర్కొంది. కమిషన్ చట్ట ప్రకారంగా తిరిగి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాలల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, రెగ్యులేటరీ కమిషన్ తరపున సుదేశ్ ఆనంద్ వాదనలు వినిపించారు.

### పెద్దసంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నారు

# సీఎం జగన్‌పై సీబీఐకి ఫిర్యాదు

విశాఖపట్నం: అధికార వైసీపీకి వ్యతిరేకంగా పడతాయనే అనుమా నం ఉన్న ఓట్లను పెద్ద సంఖ్యలో తొలగిస్తున్నారంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై సీబీఐకి తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ ఫిర్యాదు చేశారు. మంగళవారం నాడు సీబీఐ అధికారులను కలిసి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా బీవీ రామ్ మాట్లాడుతూ... ఏపీలో వైసీపీ వ్యతిరేక ఓట్లు పెద్ద ఎత్తున తొలగిస్తూ సీఎం జగన్ పెద్ద స్కాం చేస్తున్నారని చెప్పారు. స్వతంత్ర భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని దౌర్భాగ్యపు పని జగన్ చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ అనైతికంగా గెలవాలని రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఓట్లు తొలగిస్తున్నా రని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తానని తేల్చిచెప్పారు. జగన్ చేస్తున్న స్కాంలో జిల్లా ఎన్నికల అధికారులు, బీఎల్‌ఓలు, వలం టీర్లు భాగస్వామ్యులుగా ఉన్నారని అన్నారు. నయవంచకుడు జగన్ జైల్లోనే ఉండాలి తప్ప బయట తిరగకూడదని హెచ్చరించారు. గరుడ యాప్ పెట్టి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగిస్తోం దని తెలిపారు. జగన్ దొడ్డిదారిన ముఖ్యమంత్రి అవ్వాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. భారత రాజ్యంగాన్ని జగన్ భ్రష్టు పట్టించారని, జగన్ బర్త్ డే నాటికి జైలుకు వెళ్లడం ఖాయమని బీవీ రామ్ హెచ్చరించారు.

### ఏపీలో పంచాయతీ నిధుల మళ్లింపుపై

# లోక్‌సభలో ప్రశ్నించిన రఘురామ

ఢిల్లీ: ఏపీలో పంచాయతీ నిధుల మళ్లింపుపై లోక్‌సభలో వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు ప్రశ్నించారు. రఘురామ లోక్‌సభ లో జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఏపీలో గ్రామ స్వరాజ్యా నికి జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విడు దల చేసిన నిధుల్లో ఒక్క పైసా కూడా పంచాయతీలకు వెళ్లలేదని ఎంపీ రఘురామ అన్నారు. 10 రోజుల్లో నిధులను తిరిగి పంచాయతీల ఖాతాల్లోకా జమ చేయాలని కేంద్రం ఆదేశించినా గత మూడు నెలల్లో ఒక్క పైసా కూడా తిరిగి ఇవ్వలేదని చెప్పారు. వలంటీర్ వ్యవస్థ వల్ల కూడా పంచాయతీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు. వలంటీర్ వ్యవస్థపై కేంద్రం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘురామ కోరారు.

### రాయలసీమ వర్శిటీ వీసీ, రిజిస్ట్రార్‌లకు

# నాన్ బెయిలబుల్ వారెంట్లు

అమరావతి: రాయలసీమ వర్శిటీ వీసీ, రిజిస్ట్రార్‌లకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు ఇవ్వలేదని గతంలో కళాశాలల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన ధర్మాసనం కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని ఆదేశించింది. అయితే న్యాయస్థానం ఆదేశాలను వీసీ, రిజిస్ట్రార్ పట్టించుకోలేదు. దీంతో కళాశాలల యాజమాన్యాలు మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం హైకోర్టు ముందుకు వీసీ, రిజిస్ట్రార్‌లు హాజరుకావాల్సి ఉన్నా, రానందున ఇరువురికీ నాన్‌బెయిలబుల్ వారెంట్లను హైకోర్టు జారీ చేసింది.

చైతన్యరథం

# ఇలాంటి అన్నం పెడతారా?

## తిరుమల అన్నప్రసాదంపై భక్తుల నిరసన



తిరుమల: తిరుమల శ్రీవారి అన్న ప్రసాదంలో నాణ్యత లో డొల్లతనం బయటపడింది. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదంలో నాణ్యత లేదంటూ భక్తులు నిరసన తెలిపారు. భక్తులకు వడ్డించిన అన్నం బాగోలేదంటూ సిబ్బందిపై మండిపడ్డారు. ఇలాంటి అన్నం పెడతారా అంటూ నిలదీశారు. ఉన్నతాధికారులు వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఈ ఒక్కసారికి క్షమించి వదిలేయమని టీటీడీ సిబ్బంది భక్తులను కోరారు. భక్తులకు సర్దిచెప్పి పంపించేశారు.

**స్పందించిన టీటీడీ ఛైర్మెన్**

వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలో భక్తులకు వడ్డించిన అన్నప్రసాదంలో నాణ్యత లోపంపై టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు భక్తులు అన్నప్రసాదం బాగోలేదని చెప్పిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. బియ్యంలో నాణ్యత లోపంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో అద్భుతం..

## 7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అభ్యర్థిపై దినసరి కూలీ ఘనవిజయం

రాయ్‌పూర్: తెలంగాణ ఎన్నికల్లో కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క ఓ సంచలనం. ప్రభుత్వ నోటిఫికేషన్లు లేక కడుపు మండిన ఆమె న్యాయం కోసం ఎన్నికల బరిలోకి దిగింది. చివరకు ఓటమి చవి చూసినా ప్రజల హృదయాల్లో మాత్రం స్థానం దక్కించుకుంది. అయితే, ఛత్తీస్‌గఢ్‌లో కూడా ఓ దినసరి కూలి ఇలాగే న్యాయం కోసం బరిలోకి దిగాడు. కుమారుడి హత్యతో ఆగ్రహానికి గురైన అతడు ప్రజాస్వామ్యమే ఆయుధంగా ఎన్నికల బరిలోకి దిగి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రత్యర్థిపై ఘన విజయం సాధించాడు.

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈశ్వర్ సాహూ ఓ దినసరి కూలి. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి. అతడి కుమారుడు ఈ ఏడాది జరిగిన అల్లర్లల్లో కన్నుమూశాడు. ఈ ఏడాది ఏప్రిల్‌లో సాజా నియోజకవర్గంలోని బీరాన్‌పూర్ గ్రామంలో మతపరమైన అల్లర్లు జరిగాయి. ఈ ఘటనలో మరణించిన ముగ్గురిలో ఈశ్వర్ సాహూ కుమారుడు భవనేశ్వర్ సాహూ ఒకరు. కాంగ్రెస్ హయాంలో తన కుమారుడు ఇలా దుర్మరణం చెందడాన్ని ఈశ్వర్ తట్టుకోలేకపోయాడు. కాంగ్రెస్‌పై అతడిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అయితే, దోషులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని బీజేపీ ప్రభుత్వం ఆరోపించింది.

ఈ నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో సాహూను సాజా అసెంబ్లీ స్థానం నుంచి బీజేపీ బరిలోకి దించింది. మరోవైపు కాంగ్రెస్ తరపున రాజకీయ దిగ్గజం రవీంద్ర చౌబే బరిలోకి నిలిచారు. ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఆయన సొంతం. కానీ ఎన్నికల ఫలితం మాత్రం రవీంద్ర చౌబేకు ఊహించని అపజయాన్ని ఇచ్చింది. ఈశ్వర్ సాహూ రవీంద్ర చౌబేపై ఏకంగా 5,527 ఓట్ల మెజారిటీతో గెలుపొంది చరిత్ర సృష్టించారు. దీంతో, ఈ సామాన్యుడి విజయం యావత్ దేశం దృష్టినీ ఆకర్షించింది.

# పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తాం: ఉత్తమ్

న్యూఢిల్లీ: మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని తెలంగాణ ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడిన టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీకి వచ్చానన్నారు. పార్టీ పెద్దలను కలిసి చెప్పాల్సింది చెప్పాను.. ఏడు సార్లు కాంగ్రెస్ నుంచి గెలిచానన్నారు. పార్టీని ఎప్పుడూ వీడలేదు, బయట నుంచి రాలేదన్నారు. ప్రతి ఎన్నికలకు ప్రత్యేక పరిస్థితులు ఉంటాయన్నారు. తాను పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు బీఆర్ఎస్ పై ఇంత వ్యతిరేకత లేదన్నారు. ఇప్పుడు చాలా వ్యతిరేకత పెరిగిందన్నారు. 70కి పైగా స్థానాలు వస్తాయని అనుకున్నాం.. 64 సీట్ల దగ్గర ఆగిపోవడం నిరాశ పరిచింది. నేను, నా భార్య ఎప్పుడూ క్షేత్రస్థాయిలో పనిచేస్తుంటాం. తెలంగాణ ప్రజల గుండెల్లో గాంధీ కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉంది. ప్రస్తుతం పీసీసీ ప్రెసిడెంట్‌గా లేను కాబట్టి ఆ స్థాయిలో ప్రచారం చేయలేదన్నారు. నాకిచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వహించాను. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తాం. పార్టీ విధేయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తా. హైదరాబాద్ లో తుడిచిపెట్టుకుపోయాం. హైదరాబాద్ లో ఇలాంటి ఫలితం వస్తుందని అనుకోలేదు. సీఎం ఎంపికలో ఎలాంటి తాత్సారం జరగలేదు. ఫలితాలు వచ్చి 48 గంటలు కూడా దాటకుండానే పార్టీ అధిష్టానం నిరణయం తీసుకుందని ఉత్తమ్ అన్నారు.

# శకునం చెప్పే బల్లి కుడితిలో పడ్డట్లుంది విజయసాయి పరిస్థితి: బొండా

**ట్విట్టర్లో నీతులు చెప్పే కసాయి గుట్టు విప్పేసిన ఐసీఏఐ**

**క్రమశిక్షణా చర్యలపైనా స్టే తెచ్చుకున్న దిక్కుమాలిన బతుకెందుకు సాయిరెడ్డీ?**



అమరావతి: ప్రస్తుతం ఏ-2 విజయసాయి రెడ్డి పరిస్థితి శకునం చెప్పే బల్లి కుడితిలో పడ్డ మాదిరిగా ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) క్రమశిక్షణా చర్యలకు సిద్ధపడితే విజయసాయిరెడ్డి ఎందుకు తేలుకుట్టిన దొంగలా దాక్కుంటున్నాడని మంగళవారం ఒక ప్రకటనలో బొండా ప్రశ్నించారు. ప్రతి రోజూ, ప్రతి పూటా ట్విట్టర్‌లో రెట్టలు వేస్తూ చంకలు గుద్దుకునే విజయసాయి అక్టోబర్ 23న ఐసీఏఐ జారీ చేసిన నోటీసులపై ఎందుకు నోరు మెదపటం లేదు. గతంలో అరబిందో, హెటిరో, రాంకీ, దాల్మియా సిమెంట్స్‌తో క్విడ్ ప్రో కో ద్వారా జగన్‌రెడ్డికి చెందిన జగతి సంస్థలోకి వేల కోట్ల రూపాయల ముడుపులు మళ్లించి జైల్లో కూర్చున్నావు. చార్టర్డ్ అకౌంటెంట్‌గా చేసిన ఉల్లంఘనల నుండి ఎంతగా దారి మళ్లించే ప్రయత్నం చేసినా..విజయసాయిరెడ్డి బండారం మొత్తం ఐసీఏఐ డిసిప్లినరీ డైరెక్టరేట్ బట్టబయలు చేసింది. వీటితో పాటు జగతి పబ్లికేషన్స్ విలువ మదింపుపై డెల్లాయిట్ ఇచ్చిన నివేదికలోనూ నీ చేతివాటం బయటపెట్టింది. మరోవైపు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా వ్యాపారాలు చేసుకోవాలంటే జగతిలో రూ.5 కోట్లు పెట్టుబడి పెట్టాలని జయలక్ష్మి టెక్స్టైల్స్ అధినేత కన్నన్‌పై, ఎన్నారై మాదవ్ రామచంద్రపై తెచ్చిన ఒత్తిడులపైనా నీ ప్రమేయం గురించి ప్రస్తావించింది. చార్టర్డ్ అకౌంటెంట్‌గా ఉంటూ ఆ వృత్తికి అన్యాయం చేశావు. పార్లమెంటు సభ్యుడిగా ఉంటూ ఆ హోదాను దుర్వినియోగం చేస్తున్నావు. అయినా ఇంకా నీతులు వల్లించడం, సుద్దులు చెప్పడం ఏదైతే ఉందో అని న:భూతో న: భవష్యతి. ప్రతి విషయంపైనా ట్విట్టర్లో రెట్టలు వేసే విజయసాయిరెడ్డి.. ఈ వ్యవహారంపై కూడా స్పందించాలి. కోర్టుల్లో స్టేలు తెచ్చుకోకుండా, విచారణకు హాజరై నిజాయితీ నిరూపించుకోవాలని బొండా సవాల్ చేశారు.

# శ్రీవారి అన్నప్రసాదం అధ్వాన్నం

**- నాణ్యతలేని ఆహారంపై భక్తుల ఆగ్రహం పట్టించుకోని టీటీడీ**

**- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం**

అమరావతి: కళ్లకు అద్దుకుని, ఆ దేవదేవుడు అందించినదిగా శ్రీవారి భక్తులు భావించే అన్నప్రసాదం పరమ అధ్వాన్నంగా తయారవడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదశాలలో నాసిరకమైన భోజనం పెట్టడంపై భక్తులు ఆందోళన దిగడం తిరుమల కొండపై జరుగుతున్న అవినీతికి నిదర్శనం అని లోకేష్ ఆరోపించారు. ఈ మేరకు ఒక ప్రకటన మంగళవారం విడుదల చేశారు.

తిరుమలలో శ్రీవారి అన్నదాన నిలయాన్ని మా తాతగారైన అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఏప్రిల్ 6, 1985న ప్రారంభించారని, అప్పటి నుంచి అంచెలంచెలుగా అందరి సహకారంతో అన్నదాన సత్రాలు విస్తృతంగా ఏర్పాటై ఇప్పటివరకూ కోట్లాది మందికి అన్నప్రసాదాన్ని అందించి ఆకలి తీర్చాయన్నారు. దాతల విరాళాలతో అప్రతిహతంగా సాగుతున్న అన్నప్రసాదశాలలు వైకాపా సర్కారు వచ్చాక అవినీతి కేంద్రాలుగా మారాయనే విషయాన్ని అన్నప్రసాద నాణ్యత స్పష్టం చేస్తోందని ఆరోపించారు.

దేశవ్యాప్తంగా వచ్చే శ్రీవారి భక్తులు తిరుమల-తిరుపతిలో అన్నప్రసాదశాలలో ఆహారం అంటే..ప్రసాదం కంటే పరమపవిత్రంగా భావిస్తారని తెలిసి, ఇంత నాసిరకంగా పెడుతున్న టీటీడీ భక్తులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తన కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా ఆ రోజు అన్నదానానికి రూ.30 లక్షలను విరాళంగా ఇస్తుంటామని, తనలాగే లక్షల మంది దాతలు ఇస్తున్న విరాళాలు ఏమవుతున్నాయని లోకేష్ ప్రశ్నించారు. అన్నప్రసాదం నాణ్యతను అధ్వాన్నస్థాయికి దిగజార్చారని విమర్శించారు.

నాసిరకమైన అన్నప్రసాదాలు అందిస్తూ భక్తుల మనోభావాలు గాయపరుస్తూ, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న అవినీతి గద్దలను ఈ వైసీపీ సర్కారు కాపాడవచ్చు కానీ, ఆ శ్రీవారు శిక్షించి తీరుతారని హెచ్చరించారు. తిరుమల-తిరుపతి పవిత్రతని అడుగడుగునా దెబ్బతీసిన వైకాపా సర్కారు, దాని కనుసన్నల్లో నడిచే పాలకమండలి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు.

టీటీడీలో అవినీతి, అవకతవకలపై మాట్లాడితే కేసులు పెడతామని పాలకులు బెదిరించడం చూస్తుంటే ఆ అవకతవకల వెనుక వారి హస్తం ఉందనే అనుమానించాల్సి వస్తుందన్నారు. చిన్నారిని చిరుతపులి చంపేస్తే..తల్లిదండ్రులపైకి వేలు చూపించిన వైకాపా ఎమ్మెల్యేలు, ఆ చిన్నారి కుటుంబానికి కోర్టు ఆదేశించినా పరిహారం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆదాయం వచ్చే, టీటీడీ వద్ద 5 లక్షలు లేవా? అని నిలదీశారు. తిరుమల వెళ్లే ఆర్టీసీ చార్జీలు పెంచేశారని, క్యూలైన్లలో భక్తులకు టిఫిన్, పిల్లలకు పాలు ఇవ్వడం ఆపేశారని, లడ్డూ నాణ్యత తగ్గించి ధర పెంచేశారని...రూము రెంట్ వంద నుంచి వెయ్యి చేయడం వంటివన్నీ శ్రీవారికి భక్తులను దూరం చేసే కుట్రలు కావా? అని నారా లోకేష్ ప్రశ్నించారు.

# చెన్నైలో అమీర్ ఖాన్, హీరో విష్ణువిశాల్ కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించిన రెస్క్యూ టీమ్

**- తమ ఇల్లు నీట మునిగిందంటూ హీరో విష్ణువిశాల్ ట్వీట్**

**- రబ్బరు బోట్లు పంపించిన అధికారులు**





చెన్నై: మిచౌంగ్ తీవ్ర తుపాను సెలెబ్రిటీలను సైతం ఆందోళనకు గురిచేసింది. చెన్నైలో తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో అనేక ప్రాంతాలు నీట మునిగాయి. తమిళ యువ హీరో విష్ణువిశాల్ ఇంటి పైకి ఎక్కి సాయం కోసం అర్థించడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ కూడా వరదల్లో చిక్కుకుపోయిన వైనం ఫొటోల ద్వారా వెల్లడైంది. విష్ణువిశాల్ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన అధికారులు కరప్పాక్కం ఏరియాకు రెస్క్యూ టీమ్ ను పంపారు.

ఈ రెస్క్యూ బృందం అమీర్ ఖాన్ తో పాటు హీరో విష్ణువిశాల్, గుత్తా జ్వాల దంపతులను కూడా రబ్బరు బోట్ల సాయంతో కాపాడింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దీనికి సంబంధించిన ఫొటోలను విష్ణు విశాల్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. విష్ణువిశాల్ పంచుకున్న ఫొటోల్లోనే ఆమిర్ ఖాన్ కూడా దర్శనమిచ్చాడు.

అగ్నిమాపక దళ సిబ్బందికి, రెస్క్యూ బృందాలకు విష్ణువిశాల్ కృతజ్ఞతలు తెలిపాడు. ఇలాంటి కష్టసమయాల్లో తమిళనాడు ప్రభుత్వం వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపడుతోందని అభినందించాడు.

# పీఎం కిసాన్ సాయం పెంచే ఆలోచన లేదు: కేంద్రం

దిల్లీ: రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం- కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇచ్చే మొత్తాన్ని పెంచే అంశంపై కేంద్రం మరోసారి స్పందించింది. ఈ పథకం కింద ఏటా ఇచ్చే రూ.6వేల సాయం మొత్తాన్ని పెంచే ప్రతిపాదన ఏమీ లేదని తేల్చి చెప్పింది. ఈ అంశాన్ని కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి నరేంద్ర సింగ్ తోమర్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు. "ఇప్పటికైతే... పీఎం కిసాన్ మొత్తాన్ని రూ.6వేల నుంచి పెంచే ప్రతిపాదన ఏమీ లేదు' అని స్పష్టంచేశారు. దేశంలోని రైతులకు సాయం కింద 2018 నుంచి ఏటా రూ.6వేలు చొప్పున కేంద్రం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మొత్తాన్ని ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేస్తోంది. రూ.2వేలు చొప్పున మూడు విడతలుగా ఏడాదికి రూ.6వేలు చొప్పున అర్హులైన రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. అయితే, ప్రస్తుతం ఇస్తున్న పీఎం కిసాన్ మొత్తాన్ని పెంచుతారంటూ గతంలో పలు సందర్భాల్లో ప్రచారం జరగ్గా... తాజాగా మరోసారి కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఇప్పటివరకు దేశంలోని అర్హులైన 11 కోట్ల మందికి పైగా రైతులకు 15 ఇన్‌స్టాల్‌మెంట్లలో రూ.2.81లక్షల కోట్లు పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రత్యక్ష నగదు బదిలీ పథకాల్లో పీఎం కిసాన్ ఒకటని మంత్రి తెలిపారు.

# మిచౌంగ్ సృష్టించిన విధ్వంసం


తిరుమలలో


పశ్చిమ గోదావరి దెందూలురులో


బాపట్లలో


కడప జిల్లా కలసపాడులో


చీలురోడ్ వద్ద కూలిపోయిన రామాలయం ప్రహరీ గోడ..


పశ్చిమ గోదావరి జిల్లా పోలవరంలో


అమరావతిలో


నెల్లూరు జిల్లా బోగోలుల్లో రోడ్లపై విరిపడ్డ చెట్లు, విద్యుత్ స్తంబాలు


నగరిలో నీట మునిగిన వేరుశనగ పంట


కడప నగరంలోని వైఎస్ఆర్ కాలనీ..


భిమదోలులో


పశ్చిమ గోదావరి జిల్లాల్లో


కర్లపాలెంలో నీట మునిగిన మిర్చి పంట


తెనాలి మున్సిపల్ కార్యాలయం వద్ద..

# మిచౌంగ్ సృష్టించిన విధ్వంసం



ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద



తడిసిన ధాన్యపు రాసులను పరిశీలించిన గన్ని వీరాంజనేయులు



అన్నమయ్య జిల్లాలో సుమారు పదివేల ఎకరాలలో పంట నష్టం



పెదపారుపూడి యలమర్రు గ్రామంలో దెబ్బ తిన్న పంట పొలాలు



భీమవరం పట్టణం 34 వార్డు రజకులపేటలో



తుని తొండంగి మండలంలో దెబ్బ తిన్న వరి పంట



వెంకటగిరిలోని 8,10,12,13,22,24,25 వార్డుల్లో
నిరాశ్రయులైన, నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



నెల్లూరులో



చీరాల అబ్దుల్ కలాం కాలనీలో పాలు, బిస్కెట్స్, భోజనం పంపిణీ



నగరి నిండ్ర మండలం బిజి కండ్రిగలో



నెల్లూరు రూరల్ పరిధిలోని సౌత్ మోపూర్‌లో కనుపూర్ కెనాల్



నెల్లూరు నగర నియోజకవర్గం 48వ వార్డులోని పొర్లుకట్ట



కోనసీమ జిల్లా కొత్తపేట శివారు చిన్నగూళ్ళపాలెంలో



కోడూరు మండల శివారు పాలకాయ తిప్ప వద్ద కరకట్ట



పెడన నియోజకవర్గంలో సాతులూరు మునిగిన పంట పొలాలు

# దళిత జనోద్ధరణ ఇదేనా జగన్మోహన్ రెడ్డి?

ఆంధ్రప్రదేశ్ లో దళిత,గిరిజన,అణగారిన వర్గాలకు రక్షణ లేకుండా పోయింది.వారు బిక్కు,బిక్కు మంటూ బతకాల్సిన పరిస్తితి. దళితులపై జరుగుతున్న దాడులపై జాతీయ నెరగణాంక సంస్థ (ఎన్ సి ఆర్ బీ) విడుదల చేసిన వార్షిక నివేదిక 2022 పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ లో దళితు,గిరిజనుల పై దారుణ దాడులు కళ్ళకు కదుతున్నాయి.నా యస్సీ,నా ఎస్టీ అంటూ రాగాలు తీస్తున్న సియం జగన్ రెడ్డి పాలనలో దళితులకు జరిగిన మేలు ఏమిటంటే వారానికి నలుగురు దళితులు దారుణ హత్యకు గురికావడం,వారానికి ఆరుగురు హత్యా యత్నాలు ఎదుర్కోవడం,రోజుకు కనీసం ఇద్దరు దాడులకు బాధితులు కావడం,వారానికి ముగ్గురు దళిత మహిళలు అత్యాచారాలకు గురికావడం,దళితుల పై సగటున రోజుకు ఆరు నేరాలు జరుగుతున్నాయని,దళితుల పై అఘాయిత్యాలలో ఆంధ్రప్రదేశ్ ను దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనుడు జగన్ రెడ్డి అని జాతీయ నెరగణాంక సంస్థ (ఎన్ సి ఆర్ బీ) విడుదల చేసిన వార్షిక నేర నివేదిక 2022 వెల్లడించింది.దేశంలో దళితుల పై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ 7వ స్థానం,గిరిజనుల పై నేరాల్లో 8 స్థానంలో వుంది. 2021 తో పోలిస్తే 2022 దళితుల పై నేరాలు 14.5శాతం,గిరిజనుల పై 9.7 శాతం పరిగాయి. దళితుల పై నేరాల రేటు 2021లో 23.8 శాతం ఉండగా,2022 లో 27.4 శాతం పెరిగింది. గిరిజనుల పై నేరాలు రేటు 2021లో 13.8 శాతం ఉండగా,2022 లో 15,1 శాతానికి పెరిగింది. దళితుల పై దాడులు చెయ్యడంలో అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలే ఉండటంతో వారిపై జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదు. 2021 లో దళితులపై 2014 దాడులు జరగగా,2,076 మంది భాదితులు అయ్యారు. 2022 లో 2,315 దాడులు జరగగా 2,431 మంది భాదితులు అయ్యారు. అధికార పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని విచ్చల విడిగా దళితుల పై దాడులు చేస్తున్నారు. 2020 లో దళితుల పై 1950,గిరిజనులు పై 320 దాడులు జరిగాయి. 2021 లో దళితులపై 2014-గిరిజనుల పై 361 దాడులు జరిగాయి. 2022 లో 2,315,గిరిజనుల పై 396 దాడులు జరినట్లు దేశ వ్యాప్తంగా గత ఏడాది జరిగిన నేర గణాంకాల వివరాలను కేంద్ర హోం శాఖ నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో నివేదిక 2022 పేరుతో విడుదల చేసింది.ఈ విధంగా దళితులు,గిరిజనులు పని ఏటెటా పెరిగిపోతున్నాయి.రాష్ట్రంలో గత ఏడాది జరిగిన నేరాల్లో అత్యధికంగా దళిత, గిరిజనులపైనే దాడులు జరగడం ఆందోళన కలిగించే అంశం. 365 రోజుల్లో ఏకంగా 2,315 అట్రాసిటీ కేసులు నమోదు కావడం అంటే ప్రతి రోజూ ఆరుగురి కన్నా ఎక్కువ మంది దళిత, గిరిజన వర్గాలపై దాడులు జరుగుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో 2021లో 17,752గా ఉన్న నేరాల సంఖ్య 25,503కి పెరగడం అంటే ప్రమాద ఘంటికలు మోగించడమే.ఒక పక్కన పేదలు ,పెత్తం దారులు అంటూ సుద్దులు చెబుతున్న పెద్దమనిషి జగన్ పాలనలో దళితులకు ఒరగపెట్టింది ఏమిటో దళితులే అర్ధం చేసుకోవాలి.ఆ లెక్కల ప్రకారం రాష్ట్రంలో గత ఏడాది జరిగిన నేరాల్లో అత్యధికంగా దళిత, గిరిజనులపైనే దాడులు జరగడం ఆందోళన కలిగించే అంశం.

**మహిళల పై దాడులు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ లో అత్యధికం.**

ప్రతి బహిరంగ సభలో నా అక్క చెల్లెమ్మలు అంటూ రాగాలు తీసే జగన్ రెడ్డి పాలనలో మహిళకు రక్షణ ఎక్కడ? మహిళల పై దాడులు ఎంతగా పెరిగాయి అంటే విస్తీర్ణంలో,జనాభాలో మన కంటే పెద్ద రాష్ట్రాలు ఉత్తర ప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాలను వెనక్కి నెట్టి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండటం అత్యంత అవమానకరం. మహిళా హోం మంత్రి గా ఉన్న వైసీపీ ప్రభుత్వంలో మహిళలను అవమానించి నందుకు నమోదయిన కేసుల సంఖ్య భారీగా ఉందని జాతీయ క్రైం రికార్డు బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ)-2022 పేర్కొనడం సిగ్గుచేటు. గత ఏడాది మహిళలను అవమానించినట్లు నమోదయిన కేసుల్లో 11.9 రేటు తో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నది ఆంధ్రప్రదేశ్. సెక్షన్ 509 కింద ఈ తరహా నేరాలు గత ఏడాది దేశవ్యాప్తంగా 8,972 కాగా అందులో 3,145 % - 35.058% శాతం ఏపీ లోనే ఎక్కువ.అంటే ఏకంగా 11.9 శాతం వుంది. అంతే కాదు మహిళల అక్రమ రవాణా అత్యదికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో వుంది. రాష్ట్రంలో మహిళలు,బాలలు,వృద్దులు పై నేరాలు విపరీతంగా పెరిగాయి.ఈ గణాంకాలు పరిశీలిస్తే రాష్ట్రంలో దారుణ పరిస్థితులు కళ్ళకు కడుతున్నాయి. మహిళలపై నేరాల రేటు జాతీయ స్థాయిలో 66.4 శాతం ఉండగా ఆంధ్రప్రదేశ్ లో 96. 2 శాతం వుంది. ఆర్థిక నేరాల రేటు జాతీయ స్థాయిలో 14 శాతం ఉండగా,ఏపీ లో 17.5 శాతం వుంది. మహిళల పై నేరాలు 2021 లో 17,752 ఉండగా,2022 లో 25,503 కి పెరిగింది.రాష్ట్రంలో 621 మంది అబలలపై అత్యాచారాలు జరిగినట్లు నేర గణాంక లెక్కలు చెపుతున్నాయి. మరోవైపు దళిత మహిళ హోం మంత్రిగా ఉన్నా 248 మంది దళిత మహిళలపై తీవ్రమైన దాడులు జరిగడం, అత్యాచారాల్లో 58 మంది దళిత మైనర్లు బాధితులుగా ఉండటం అంటే దళిత హోం మంత్రి దళితులను కాపాడటానికి ఉన్నట్లా?లేక కేవలం తనపదవి కాపాడుకోవడానికి ముఖ్యమంత్రికి రక్షణ కల్పించడానికి మాత్రమే ఉన్నట్లా? జగన్ ప్రభుత్వం మహిళల రక్షణ పట్ల ఎంత భాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తుందో జాతీయ క్రైం రికార్డు బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ)-2022 నివేదిక వెల్లదించింది. ఉదాహరణకి కొందరి మహిళల పై జరిగిన అఘాయిత్యాలను పరిశీలిస్తే గుంటూరు జిల్లా పాలడుగులో వివాహితపై గ్యాంగ్ రేప్, రాజుపాలెంలో బాలికపై అత్యాచారం, నరసరావుపేటలో డిగ్రీ విద్యార్థిని అనూష దారుణహత్య జరిగినా నిందితులపై చర్యలు తీసుకోలేదు.పల్నాడులో గిరిజన మహిళ అప్పు అడిగినందుకు వైసీపీ నాయకుడు ట్రాక్టర్ తో తొక్కించి దారుణంగా చంపేశారు. రాజమండ్రిలో మైనార్టీ బాలికను అత్యాచారం చేసి దిశ పోలీస్ స్టేషన్ ముందు పడేసినా,నెల్లూరులో దివ్యాంగు రాలిపై పని చేస్తున్న కార్యాలయంలోనే అత్యాచారం చేసినా పట్టించుకొన్న దిక్కులేదు.నంద్యాలలో అబ్దుల్ సలాం భార్య, కుమార్తెలను అత్యాచారం చేస్తామంటూ వైసీపీ నేతలు బెదిరించడంతో ఆ కుటుంబం అంతా రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నదుస్థితి.మంత్రి పేర్ని నాని అనుచరుల వేధింపులతో జయలక్ష్మి అనే ఆశా వర్కర్ ఆత్మహత్యకు పాల్పడినా చర్యలులేవు. చిత్తూరులో డాక్టర్ అనితా రాణిపై వైసీపీ నేతలు దౌర్జన్యా లకు పాల్పడినా ఎలాంటి చర్యలు లేవు. రేణిగుంటలో చర్చ్ ఫాదర్ దైవ సహాయం ఓ యువతిని అత్యాచారం చేస్తే కనీసం ఫిర్యాదు కూడా తీసుకోని దుస్తితి.కృష్ణా జిల్లా తిరువూరులో గ్రామ వాలంటీర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినా చర్యలు లేవు.ఈ విధంగా ఎన్నోఅఘాయిత్యాలు, ఘోరాలు, నేరాలు, ఘోరాలు జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఒక్కసారి కూడా సమీక్షించక పోగా నోరు విప్పిన పాపాన పోలేదు

**దళిత,గిరిజన అణగారిన వర్గాల భద్రతా గాలిలో దీపం**

రాష్ట్రంలోఎన్నడూ లేని విధంగా జగన్ రెడ్డి పాలనలో ఆ యావర్గాల భద్రత గాలిలో దీపం అయింది. ఎస్సీ, ఎస్టీల హక్కులు హరించివేస్తూ వారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతున్నారు. వైసిపి నాయకులు నిత్యం దళితులు, గిరిజనులు, బడుగు, బలహీనవర్గాల ప్రజలపై హత్యలు అత్యాచారాలు, దాడులు చేయటం తమ నైతిక హక్కు అన్నవిధంగా వ్యవహరిస్తున్నారు.ఒక పక్కన నా ఎస్సీలు,నా ఎస్టీలు,నా బీఎస్సీలు అంటూ బులిపిస్తున్న జగన్ రెడ్డి ఆ వర్గాలపై ఉక్కుపాదం మోపుతూ వారికి నరకం చూపిస్తున్నారు.నాలుగున్నరేళ్లుగా దళితులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల పట్ల జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంత దారుణంగా వ్యవహరించిందో జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్ సీ ఆర్ బీ) వెల్లడించిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి .వెనుక బడిన వర్గాల వారి పై దాడులు జరగని రోజంటూ లేదు రాష్ట్రంలో.ఒక పక్కన దళితుల పై దమన కాండ సాగిస్తూ మరోపక్క పేదలకు,పెత్తందారులకు యుద్ధం అంటూ ముఖ్యమంత్రి పేదలను రెచ్చగొడుతున్నారు.అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అనంత బాబు దళితవర్గానికి చెందిన డ్రైవర్‌ను చంపి ఇంటికి డోర్ డెలివరీ చెయ్యడం అధికార పార్టీ దురంహకారానికి పరాకాష్ట. అయినా ఎమ్మెల్సీ అనంతబాబుపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, అధికార పార్టీ అతనికి రాచ మర్యాదలు చేస్తూ ముఖ్యమంత్రి తన వెంట తిప్పుకొంటూ పక్కన కూర్చో పెట్టుకొంటున్నారు. కరో నా సమయంలో మాస్క్ అడిగిన దళిత డాక్టర్ సుధాకర్ ను పెడరెక్కలు విరిసి దారుణాతి దారుణంగా వేధించి చంపేశారు.మాస్క్ పెట్టుకోలేదని మరో దళిత యువకుణ్ణి లాఠీలతో చితకబాది చంపేశారు. పులివెందుల్లో దళితుడి హత్య, ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హనుమాయమ్మను ట్రాక్టర్‌తో ఢీకొట్టి చంపేసారు.ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిని కిరాతకంగా చంపేశారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే దళిత యువకుడిని పోలీస్ స్టేషన్లోనే గుండుకొట్టి అవమానించారు.సిఎం ఇంటికి కూత వేటు దూరంలో ఒక దళిత మహిళను అత్యాచారం చేసి హత్య చేసి చంపేసారు . ఇలా దళితుల పై జరిగిన దాడులను రాయాలి అంటే ఒక పుస్తకమే అవుతుంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిపైనాకూడా ఇష్టానుసారం దాడులకు తెగబడుతున్నారు.ఇటువంటి పాలకులు మనకు అవసరమా? అని దళితులు ఎందుకు ఆలోచించాల్సిన సమయం ఆసన్న మైనది. ఒక పక్కన దళితుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ, తమది దళిత ప్రభుత్వం అని చెప్పుకొంటూ దళితులపై దమన కాండ సాగిస్తున్నది జగన్ ప్రభుత్వం. రాష్ట్రంలోఎన్నడూ లేని విధంగా దళిత,గిరిజనులకు రక్షణ లేకుండా పోయింది.వారు బిక్కు,బిక్కు మంటూ బతకాల్సిన పరిస్తితి. దళిత మహిళల పై అత్యాచారాలకు పాల్పడినా,శిరోముండ నాలు చేసినా చర్యలుండవు. జగన్ రెడ్డి పాలనలో దళిత,గిరిజన,అణగారిని వర్గాల భద్రత గాలిలో దీపంలా మారింది.ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్ ఆ వర్గాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. అరాచక వాదికి అధికారం దక్కడంతో అరాచకమే రాజ్యమేలుతుంది ఆంధ్రప్రదేశ్ లో.

# మిచౌంగ్ తుఫాను సహాయకచర్యల్లో ప్రభుత్వం విఫలం!

- వేల ఎకరాలలో దెబ్బతిన్న పంటలు
- రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి
- తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి
- జోరు వర్షంలోనూ వాగుల ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి





**బాపట్ల (చైతన్యరథం):** మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యల్లో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం మార్టూరు, పర్చూరు మండలాల్లో పంటలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో తుఫాను తీవ్రతతో వేలాది ఎకరాలు పంటలు నీట మునియన్నారు. జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మిగ్జామ్ తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో వరి, ప్రత్తి, మిరప, పొగాకు, మొక్కజొన్న పంట పొలాలన్నీ నీట మునిగి కోట్లాది రూపాయిల పంట నష్టం వాటిల్లిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 80 వేల ఎకరాలలో పంటలు నీట మునిగాయన్నారు. అన్నదాతలు ఆశలపై తుఫాను నీళ్లు చల్లిందన్నారు. తుఫాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని అసహనం వ్యక్తం చేశారు. తుఫాను ప్రభావంతో రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు.మార్టూరు, పర్చూరు వాగులలో తూటి కాడ , గుర్రపు డెక్కపిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో వరద నీరు పోయే పరిస్థితి లేక బ్రిడ్జి కానాలు మూసుకుపోయి వరద వెళ్ళే పరిస్థితి లేదన్నారు. మార్టూరులో తెలుగు రైతు ఆధ్వర్యంలో వాగులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, గుర్రం , తూటి కాడను తెలుగు రైతు ఆధ్వర్యంలో తొలగించారని ఆయన వివరించారు. రెవిన్యూ పోలీస్, యంత్రాంగం ఇలాంటి సమయాలలో ఉండాలని కానీ ఎవరూ లేకపోవడం చాలా విచారకర మన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు బాధితులకు అండగా ఉండాలని పిలపునిచ్చారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సాధ్యమైనంత వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్ట పోయిన రైతాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన ఆదుకునేందుకు త్వరగా పంట నష్టం వివరాలను నమోదు చేయాలన్నారు. తుఫాను నష్ట పరిహారం వేగంగా అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే ఏలూరి...**

తుఫాను ప్రభావంతో పంట పొలాలు నీట మునిగాయని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, మార్టూరు పర్చూరు వాగు బ్రిడ్జి కానాలు తూటి కాడ ,గుర్రపు డెక్కతో మూసుకుపోయాయని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కు వివరించారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో తెలుగు రైతు ఆధ్వర్యంలో రైతులు స్వచ్ఛందంగా వాటిని తొలగిస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. వ్యర్థాలను తొలగించుకుంటే వేలాది ఎకరాలలో వరద ప్రవహించే అవకాశం ఉందని తక్షణమే ఆ దిశగా వాగుల వద్ద పరిస్థితిని సమీక్షించి చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పేదలకు సహాయకు చర్యలు చేపట్టాలని కోరారు.

**రైతాంగాన్ని ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని అధినేత చంద్రబాబుకు విజ్ఞప్తి**

తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుని అండగా నిలిచేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ను కోరారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని అధినేత నేతలకు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని అధినేతకు వివరించారు . ప్రధానంగా మిరప, వరి, పొగాకు మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింద ని అధినేతకు వివరించారు.పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా 80వేల ఎకరాలలో పంటలు నీట మునిగిపోయాయని తెలిపారు.

# నోరు అదుపులో పెట్టుకో... మేరుగ నాగార్జున

**- వైసీపీ మంత్రిపై టీడీపీ నేత కోవెలమూడి రవీంద్ర మండిపాటు**

**గుంటూరు (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తన స్థాయి మరచి మాట్లాడుతున్నాడని, తాను నిర్వర్తిస్తున్న శాఖపై ఏమాత్రం పట్టులేని ఆయన... ముందు తన శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకుంటే మంచిదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలముడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబును వెన్నుపోటు దారుడు అంటూ నాగార్జున... నువ్వు... నీ జగన్ రెడ్డి ఎంత వెన్నుపోటుదారుడో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుసునని అన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటుపొడిచి, చిన్నానను చంపి ముఖ్యమంత్రి అయ్యాడన్న విషయం నాగార్జున మర్చిపోతే ఎలా? అని ప్రశ్నించారు. దళితులకు న్యాయం చేయమని మంత్రి పదవీ ఇస్తే... నువ్వు మాత్రం జగన్ తాబెదారుగా మారడమే కాకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని హత్యలు చేయించ లేదా, అనేక మంది దళితులు, గిరిజన మహిళా మీద అత్యాచారలు ఎందుకు జరుగుతున్నాయి? అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ నేరగణాంక సంస్థ ఇచ్చిన నివేదికకు ఏం సమాధానం చెబుతారు? అని నిలదీశారు. దళితుడైన మేరుగ నాగార్జున... జగన్ పాలనలో తోటి దళితులపై దాడులు జరుగుతున్నా స్పందించని వారు కూడా చంద్రబాబుపై అవాకులు చవాకులు పేలడం దుర్మార్గమన్నారు.

దళితుల్ని నిండా ముంచిన జగన్ దళిత జాతీకి క్షమాపణలు చెప్పాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో నడిచే హాస్టళ్ళు అధ్వాన స్థితిలో ఉన్నాయని, ఎస్సి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జిలు చెల్లించటం లేదన్నారు. చిన్నపిల్లలకు ఇచ్చే చిక్కిలో పురుగులు వస్తున్న కూడా సంబంధిత అధికారులపై చర్యలు



తీసుకోకపోవడం దారుణమన్నారు. తన శాఖలో ఏం జరుగుతుందో కూడా నాగార్జునకు ఏమాత్రం అవగాహన లేదని, చంద్రబాబును తిట్టడమే పనిగాపెట్టుకున్నారని అన్నారు. ఇంకోసారి చంద్రబాబుపై నోరు పారేసుకుంటే నిన్ను ఈ రాష్ట్రం నుంచి తరిమికొడతామని కోవెలమూడి రవీంద్ర హెచ్చరించారు.

## డబుల్ ఎంట్రీ ఓటర్ల తొలగింపు జాబితా ఇవ్వండి

**- ఆర్డీవోను కోరిన టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఉమామహేశ్వర నాయుడు**

**కళ్యాణదుర్గం (చైతన్యరథం):** నియోజకవర్గ వ్యాప్తంగా తొలగించిన డబుల్ ఎంట్రీ ఓటర్ల జాబితా తమకు ఇవ్వాలని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆర్డిఓ రాణి సుష్మితను కోరారు. మంగళవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాకు సంబంధించి ఉమామహేశ్వరనాయుడు ఆక్షేపణలు, తొలగింపులపై పలు సమస్యలను ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. డబుల్ ఎంట్రీ ఓటర్లను ఎక్కడెక్కడ తొలగించారు. ఏ కారణం చేత తొలగించారో అన్న అంశాలకు సంబంధించి ఒక జాబితాను తమకు అందజేయాలని ఆర్డిఓకు విన్నవించారు. ఆ జాబితా ఆధారంగా మేము కూడా సమగ్రంగా పరిశీలిస్తామన్నారు. పగడ్బందీగా ఓటర్ల జాబితాను తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జగన్‌రెడ్డి పాలనలో నేరాంధ్రప్రదేశ్‌గా మారిన ఆంధ్ర రాష్ట్రం

**- తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర మండిపాటు**




**విజయవాడ (చైతన్యరథం):** జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్ గా మారిపోయిందని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర మండిపడ్డారు. స్త్రీలపై దాడుల్లో దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం మొదటి స్థానం సంపాదించుకోవడంలో జగన్ రెడ్డి రికార్డ్ బద్దలు కొట్టారని అన్నారు. కేంద్రహోం శాఖ (నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో) నివేదికలో ప్రతి రెండు రోజులకోకసారి ఐదు హత్యలు, ఐదు కిడ్నాప్‌లు, 13 అట్రాసిటీ కేసులు, స్త్రీలపై 140 అఘాయిత్యాలు, బాలికలు మహిళలపై 2 రేప్ కేసులు, పిల్లలపై 18 దాడులకు ఇలా జగన్ రెడ్డి పాలన సాగుతుందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో మన రాష్ట్రం ఘన నేర చరిత్ర దేశవ్యాప్తంగా తెలిసిందన్నారు. ఒకపక్క దళిత మహిళ హెూం మంత్రిగా ఉన్న, దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం సిగ్గుచేటు అన్నారు. జగనన్న పాలనలో అక్క చెల్లెమ్మల ఆత్మగౌరవానికి భంగం కలిగిందన్నారు. యూపీ, బీహార్ లాంటి రాష్ట్రాలను వెనక్కి నెట్టి ఆంధ్ర రాష్ట్రం మహిళలపై దాడుల్లో ముందంజ వేయటం జగన్ రెడ్డి పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. 2019 నుండి 2023 వరకు రాష్ట్రంలో సుమారు 30 వేల మంది మహిళలపై దాడులు, అత్యాచారాలు జరిగాయని, వీరిలో ఎక్కువ మంది దళితులు, బీసీలు, మైనారిటీలు ఉన్నారని అన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా జగన్ రెడ్డి తయారు చేశాడన్నారు. యువత గంజాయికి బానిసలై పెడదోవ పట్టి ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి అన్నారు. రాజధాని అమరావతిలో భూములు ఇచ్చిన మహిళా రైతులపై జగన్ రెడ్డి చేయించిన దాడులు యావత్తు దేశం మొత్తం మర్చిపోయిందన్నారు. రాష్ట్రంలో వైసిపి నాయకుల అరాచకాలకు అడ్డు అదుపు లేదన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలు రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ రెడ్డి నడిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మహిళలకు పట్టిన ఈ దుస్థితిని వదిలించుకోవాలంటే చంద్రబాబు పాలన మనకు ఎంతో అవసరం అన్నారు. ఆంధ్ర రాష్ట్రం గాడిలో పడాలన్న, లా అండ్ ఆర్డర్ సవ్యంగా పనిచేయాలన్న, మహిళలకు రక్షణ ఉండాలన్న చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుంటే ఇవన్నీ సాధ్యం అన్నారు. సైకో పోవాలి- సైకిల్ రావాలి అనే నినాదంతో రాష్ట్రంలోని మహిళలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

## కందుకూరు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఇంటూరి పర్యటన.. బాధితులకు భోజనం అందజేత



**కందుకూరు (చైతన్యరథం):** పట్టణంలోని జనార్ధనకాలనీ, ఎస్టీ కాలనీ, ఏకలవ్యనగర్ ప్రాంతాలలో నీటమునిగిన ఇళ్లను నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పరిశీలించారు. బాధితులతో మాట్లాడి ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు ధైర్యం చెప్పారు. వారందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నాగేశ్వరరావు సూచించారు. తమ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో అలాగే టీఆర్ఆర్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరాలకు వెళ్లి, అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో నాగేశ్వరరావు మాట్లాడారు. భోజనం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు నాగేశ్వరరావు వెంట ఉన్నారు.

## అట్ల ప్రగడలో వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన దేవదత్

**- పంట పూర్తిగా నష్టపోవడంతో రైతు భారీ నష్టం**

**- ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్**



**ఏ కొండూరు (చైతన్యరథం):** కంభంపాడు గ్రామ పంచాయతీ, శివారు గ్రామం అట్ల ప్రగడలో వర్షాభావం వల్ల దెబ్బతిన్న వరి పంటలను గ్రామ రైతులతో కలిసి, నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్ పరిశీలించారు. వర్షం కారణంగా వరి పంట నష్టాన్ని రైతు గొర్ల వేణుగోపాల్ రెడ్డిఇన్చార్జి దేవదత్‌కి వివరించారు. నోటిదాకా వచ్చిన పంట, వర్షం వలన నేల కొరిగి పూర్తిగా నష్టాన్ని కలగజేసింది అనేసి ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న రైతు అయిన నేను రెండున్నర ఎకరాలు వరి పంట వేసుకుంటే, ఇంకొక రెండు మూడు రోజుల్లో వరి పంటను కోసి, దాన్యం చేద్దామనుకున్న తరుణంలో వర్షం, పంటను పూర్తిగా నాశనం చేసిందని తెలిపారు. వాతావరణ సహకరించడం లేదు.

రానున్న రోజులో వర్షం పడుతుందని ముందుగానే పంటను కోసి, నష్టం కలగకుండా చూసుకుందాం అనుకుంటే, వరి కోత మిషన్ డిమాండ్ వలన, కోత మెషిన్లు అందుబాటులో లేకపోవడం వల్ల, తీవ్ర నష్టానికి గురయ్యానని కన్నీటితో రైతు వేణుగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 30 వేల పెట్టుబడి పెట్టి, కనీసం ఎకరానికి 5,000 -10,000 అయినా మిగులుతాయి అన్న ఆశతో ఉంటే, పంట పూర్తిగా నష్టపోవడం వలన భారీ నష్టాన్ని వచ్చిందని అప్పులు ఎలా తీర్చుకోవాలని తెలియని స్థితిలో ఉన్నాను అని కన్నీటితో తెలియజేశారు. మొత్తానికి ఒక లక్షకు పైగా పంట నష్టం కలిగింది అని వాపోయారు. తీవ్ర గాలుల వలన, మిర్చి పంట కూడా నేలకు వరిగింది, ప్రత్తి కూడా రంగు బారే పరిస్థితి వచ్చింది, కొత్తగా మొలకలు రావటం వలన కూడా ప్రత్తి నాణ్యత తగ్గే అవకాశం వుంది అని రైతులు తెలియజేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో, ప్రభుత్వాలు ఆదుకొనక పోతే రైతు మనుగడే కష్టంగా వుంటుంది. రైతు కూలీలకు కూడా ఉపాధి అందలేని పరిస్థితి. నష్ట పరిహారం వరి పంటకు ఏకరానికి 60,000 ఇస్తేనే అప్పుల బాధ నుంచి బయటపడగలను అని రైతు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. రైతులతో, దేవదత్ మాట్లాడుతూ, పంట నష్టాన్ని, తెదేపా అధినాయకత్వం చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసుకువెళతాను, తుఫాన్ వలన నష్ట పోయిన రైతులందరికీ, పంట నష్ట పరిహారం వచ్చేవరకు తెలుగుదేశం పార్టీ, రైతుకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం మీద పోరాడి, పంట నష్ట పరిహారం అందేలా చూస్తాం అని హామీ ఇచ్చారు. దేవదత్‌తో పాటు కంభంపాడు గ్రామ తెదేపా ఉపాధ్యక్షులు మరియు బూత్ కన్వీనర్ గొర్ల రమేష్ రెడ్డి, రైతులు: గొర్ల వేణుగోపాల్ రెడ్డి , నరేడ్ల వెంకటేశ్వర్ రెడ్డి, నరెడ్ల అశోక్ రెడ్డి, తుమ్మూరు వీరారెడ్డి , తుమ్మూరు శ్రీనివాసరెడ్డి, కానుగుల శ్రీనివాసరావు, తుమ్మూరు చంద్రశేఖర్ రెడ్డి, గొర్ల వీరారెడ్డి పాల్గొన్నారు.

## విపత్తుల వేళ ప్రభుత్వం చేతులెత్తేయడం దారుణం

**- నెల్లూరు ప్రజల్ని గాలికొదిలేసిన ప్రభుత్వం**

**- ముంపు ప్రభావిత ప్రాంతాల్లో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పర్యటన**

**నెల్లూరు (చైతన్యరథం):** తుఫాను నేపథ్యంలో నెల్లూరు జిల్లా అతలాకుతలమైంది. ముఖ్యంగా నెల్లూరు నగరంలోని లోతట్టు ప్రాంతాలన్ని నీటిలో మునిగిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తినడాని తిండి లేక, తాగడానికి నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పరామర్శించారు. పట్టణంలోని జనార్ధనకాలనీ, బోడిగాడితోట, మనసుర్ నగర్, మూలపేట, వెంకటాపురం ప్రాంతాలలో నీటమునిగిన ఇళ్లను కోటంరెడ్డి , పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా తుఫాను కారణంగా కూలిపోయిన వృక్షాలను స్వయంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తొలగించారు. అనంతరం బాధితులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పిస్తూ భోజన ఏర్పాట్లు చేశారు. తుఫాను కారణంగా నేడు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోటంరెడ్డి సూచించారు. తమ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఎలాంటి అవసరం వచ్చినా సంప్రదించాలని కోరారు. విపత్తుల వేళ ప్రజల్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం దారుణమన్నారు. ముంపు కారణంగా ఇబ్బందులు ఏదుర్కొంటున్న ప్రజల్ని అధికారపార్టీ నేతలు కనీసం పరామర్శించకపోవడం దారుణమన్నారు. తుఫాను బాధితుల్ని ప్రభుత్వం పట్టించుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వమే పూర్తిగా ఆదుకోవాలని కోటంరెడ్డి డిమాండ్ చేశారు.



# పూళ్ళ గ్రామంలో తడిసిన ధాన్యపు రాసులను పరిశీలించిన గన్నీ

- పూర్తిగా నీళ్ళలో నానిన ధాన్యాన్ని కోనాలని డిమాండ్
- 10 రోజులనుంచి వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్నా మిన్నకున్న ప్రభుత్వం
- ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు

**భీమడోలు (చైతన్యరథం):** మండలం పూళ్ళ గ్రామంలో తడిసిన ధాన్యపు రాసులను ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పరిశీలించారు. గత రాత్రినుంచి కురిసిన భారీ వర్షానికి ధాన్యం రాసుల అడుగునుంచి 2 నుండి 3 అడుగుల మేర ధాన్యం నీటితో నానిపోవడం గన్ని పరిశీలించారు. అక్కడనుంచి ఆర్‌డిఓ తో మాట్లాడగా 25 శాతం తేమ ఉన్నా ధాన్యం సేకరిస్తాము అని చెప్పగా పూర్తిగా నీళ్ళలో నానిన ధాన్యాన్ని కోనాలని డిమాండ్ చేశారు. అక్కడే ఉన్న అగ్రికల్చర్ ఏఓ సివిల్ సప్లై డిటి తో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని ఏటువంటి షరతులు లేకుండా కొనాలని అన్నారు. అనంతరం మీడియా ద్వారా కలెక్టరు మీరైనా రైతుల పక్షాన నిలబడి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలని చేతులెత్తి నమస్కారం చేస్తూ వేడుకున్నారు. ఈ సందర్భంగా గన్ని మాట్లాడుతూ..జగన్ ప్రభుత్వంలో సరైన సన్నద్ధత లేకపోవడమే రైతుల కష్టాలకు కారణం. 10 రోజులనుంచి వాతావరణ శాఖ హెచ్చరికలు చేస్తున్నా మిన్నకుండి నిన్న ఈరోజు హడావిడి ప్రకటనలు చేస్తున్నారు. రైతుల బాదలు చూడు జగన్ రెడ్డి. ఆరుగాలం పంట పండించి వరుణుడిపాలవుతుంటే నీకు నీ వంది మాగాదులకు కానరావట్లేదా. రైతుల ధాన్యం రోడ్ల పక్కన ఆరబోసి ఉన్నా వాటిని మిల్లులకు తోలే ప్రయత్నం చేయకపోవడం నీ చేతకాని పరిపాలనకు నిదర్శనం. కనీసం ప్రభుత్వం ద్వారా బరకాలు సప్లై చేయలేకపోవడం సన్నద్ధత లేకపోవడమే. ఎడా పెడా సొంత



జనాల కోసం, సొంత ఖజానా నింపుకోవడం కోసం అప్పులు చేసి, ఆ అప్పులు తీర్చడానికి మళ్ళీ అప్పులు చేసి, ఇపుడు తుపాను వస్తే ఆదుకోవడానికి కూడా అప్పు చేయవలసిన పరిస్థితి వచ్చింది ఈ దౌర్భాగ్య ప్రభుత్వంలో. కనీసం రైతుల అభయమిచ్చే మానవత్వం కోరవడింది మీ నాయకులలో అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

తడిసిన ధాన్యం రైతు భరోసా కేంద్రం ద్వారా కోనాలి. వెంటనే నష్ట పరిహారంగా హెక్టారుకు 30వేలు ఇవ్వాలి. ఆక్వా రంగానికి హెక్టారుకు 50వేలు ఇవ్వాలి, కూలిన ఇళ్లకు 1లక్షపరిహారం ఇచ్చి ఉచితంగా ఇల్లు మంజూరు చేయాలి అని డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరణం పెద్దిరాఉ, దూసనపూడీ పుల్లయ్య నాయుడూ, నూకల గనేష్, పేడ్డ సత్యన్నారాయణ, గురువెల్లి శంకర్, కొండేటి రత్తయ్య రమేష్, పెద్దిరెడ్డీ సురేశ్ మరియు ఇతర తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పంటలు దెబ్బతిన్న ప్రాంతంలో ధూళిపూడి పర్యటన

- ఎకరానికి 50వేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్

**ముమ్మిడివరం (చైతన్యరథం):** నియోజకవర్గం తాళ్ళరేవు మండలం పి.మల్లవరం పంచాయతీ లో "మిచౌంగ్" తుఫాన్ ప్రభావం తో కురిసిన భారీ వర్షాలకు వరిపంటలు దెబ్బ తిన్న ప్రాంతంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంట చేతికొచ్చిన సమయం లో తుఫాన్ ప్రభావం తో రైతులు తీవ్రంగా నష్టపోయారు, ఎకరానికి సుమారు 30 వేలు నుంచి 40 వేలు రూపాయలు వరకూ పెట్టుబడులు పెట్టారని, నీట మునిగిన వరిని ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వ అధికారులు కొనుగోలు చెయ్యాలని , లేని పక్షంలో ఎకరానికి 50 వేల రూపాయలు అందచేయ్యాలని డిమాండ్ చేస్తున్నా, అధికారులు వరి ఎలా ఉన్నా రైతులు వద్ద తీసుకుంటాం అని చెప్పిన స్తానిక రైతు భరోసా కేంద్ర సిబ్బంది తేమ శాతం ఉంటే మిల్లర్లు తీసుకోవడం లేదు అని చెప్పడం జరిగింది అన్నారు, బాబి వెంట దున్నా మురళి, ఉండ్రు శ్రీనివాసరావు, దడాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : మాజీమంత్రి గొల్లపల్లి



**మామిడికుదురు (చైతన్యరథం):** మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు డిమాండ్ చేసారు.మామిడి కుదురు గ్రామంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కలసి రైతుల కష్టాలను తెలుసుకున్నారు. వరి చేలను కోసి ధాన్యాన్ని రాసులు గా చేసుకున్నాక సమయానికి ప్రభుత్వం మిల్లులకు తలలించకుండా జాప్యం చెయ్యడం వల్ల ధాన్యం రాశులు తడిచి పోయి తీవ్రంగా నష్టం వాటిల్లిందని, కోతకు రెడీగా ఉన్నటువంటి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించగా, చేలు మొత్తం పడిపోయాయని, చేలు కోసి మోపులుగా కట్టుకుని మాసుళ్ళ కు రెడీ గా ఉన్నా మోపులు సైతం చెలల్లోనే తడిచిపోయాయని గొల్లపల్లి వాటిని సందర్శించి రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారని, ఈ అకాల వర్షాలు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గొల్లపల్లి డిమాండ్ చేశారు. ఎకరాకు సుమారు 30వేల రూపాయలు పెట్టుబడులు అయ్యాయి అని పంట చేతికి వచ్చే సమయానికి ఈ తుఫాను వల్ల మొత్తం నాశనం అయిపోయాయని రైతులు వాపోయారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సొమ్మును వెంటనే చెల్లించాలని గొల్లపల్లి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వైస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతులు అనేక సార్లు నష్టపోయినప్పటికి ఒక్క సారి కూడా రైతులను ఆదుకోలేదని గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమం లో ఈలి శ్రీనివాస్, కంచి విశ్వనాదం, ఇంటి గణపతి, ఇంటి మహేంద్ర, రుద్ర శ్రీనివాస్, కోలా సురేష్, పెచ్చెట్టి భాస్కరరావు, గాలి బేగ్, అప్పారి వెంకటేశ్వరావు, సాపే కాశీ, నైనాల శ్రీరామ్, కాట్రేనిపాడు నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## తుఫాన్ బాధితుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- డిమాండ్ చేసిన చీరాల టీడీపీ నేత ఎం.ఎం కొండయ్య



**చీరాల (చైతన్యరథం):** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో చీరాలలోని పలు కాలనీలు నీట మునిగాయని, మరికొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వరద నీరు వెళ్లే దారి లేక రోడ్లపై నీరు చేరడంతో పాటు ఇళ్లలోకి వస్తున్నాయని చీరాల నియోజకవర్గ టీడీపీ నేత ఎం.ఎం. కొండయ్య అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. తుఫాను కారణంగా రైతులు అన్ని విధాలుగా నష్టపోయిరని వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. మంగళవారం చీరాల నియోజకవర్గం రామాపురం రోడ్డు నందు అబ్దుల్ కలాం కాలనీలోని ప్రజలకు పాలు, బిస్కెట్లు, భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గం యువ నాయకులు గౌరీ అమర్నాథ్, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, లావేటి శ్రీనివాస్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను భాదితుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- బాధితులకు అండగా నిలిచినర వేగేశన నరేంద్రవర్మ
- బాపట్ల తీర ప్రాంత ప్రజలకు ప్రత్యే పునరావాస ఏర్పాట్లు
- తుఫాను భాదితులకు అండగా ఉంటమని హామీ

**బాపట్ల (చైతన్యరథం):** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను బాపట్ల సమీపంలో తీరం తాటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికి ప్రభుత్వం మాత్రం ఎటువంటి నష్ట నివారణ చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమని నియోజకవర్గ టీడీపీ నేత వేగేశన నరేంద్ర వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా వేగేశన నరేంద్ర వర్మ నిరంతరం పనిచేస్తున్నారు. మిచౌంగ్ తుఫాను బాపట్ల వద్ద తీరం దాటిన నేపథ్యంలో నరేంద్ర వర్మ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాల్లో తలదాచు కుంటున్న వారికి ఉదయం అల్పాహారం, మధ్యహ్నం భోజనం, రాత్రికి ప్రత్యేక భోజనాలు అందజేస్తున్నారు. బాపట్ల మండలం అడివిపల్లెపాలెం, కృపానగర్ లోని ఏయమ్‌జి పాఠశాలలోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఆయన... ప్రజలకు ఎటు వంటి లోటు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పునరావాస కేంద్రంలో సుమారు 350మందిపైగా తలదాచు కుంటున్నారని, వారికి అన్ని వసతులు ఏర్పాటు చేశారు. మీకు అండగా నేను ఉంటానని ఎవరు భయపడవద్దని అన్నారు. తుఫాన్ తీరం దాటే వరకు ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అని సూచిం చారు. మీకు ఏది అవసరం అయినా వెంటనే నాకు ఫోన్ చేయండి



నేను తక్షణమే మీకు సహాయం చేస్తానని నరేంద్ర వర్మ హామీ ఇచ్చారు. తుఫాను బాధితుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వం ఎటువంటి నష్టనివారణ చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. మాండూస్, నివర్ వంటి తుఫాన్లతో రైతులు తీవ్రంగా నష్టపో యారని, ఆ అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 100 కి.మీ వేగంతో భారీ గాలులు వీస్తూ వచ్చే ఈ తుఫానుకు పెద్దఎత్తున నష్టం జరిగే ప్రమాదం ఉందని, రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరు అలెర్ట్ గా ఉండాల్సిన ఈ విపత్తు పట్ల ప్రభుత్వం మొద్దునిద్ర పోతూ రైతు కష్టాన్ని వరదపాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గోగు శివ, సామియెల్, దానయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుకేదీ భరోసా?

- అన్నదాతలపై జగన్ రెడ్డి అరాచకత్వం
- కళ్ల ముందే కష్టమంతా నీళ్లపాలవుతుంటే కనిపించడం లేదా? జగన్‌రెడ్డి
- వర్షానికి తడిచిన పంటలను పరిశీలించి, రైతుల్ని పరామర్శించిన వర్ల కుమార్ రాజా

**పామర్రు (చైతన్యరథం):** ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించిన రైతుని.. జగన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్యం నట్టేట ముంచుతోంది. చేతికందిన పంటను కాపాడుకునేందుకు కనీసం సహాయం చేయాలనే ఆలోచన చేయని ప్రభుత్వం ఉండి ఏం ప్రయోజనమని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వర్ల కుమార్ రాజా ప్రశ్నించారు. పెదపారుపూడి మండలంలోని యలమర్రు గ్రామంలో పంట పొలాలను, కళ్లాల్లోని పంటలను పరిశీలించారు. తుపాను గురించి పది రోజుల నుండే హెచ్చరికలున్నా.. ధాన్యం సేకరించడంలో, కళ్లాల్లోని పంటను కాపాడేందుకు పట్టాలు సరఫరా చేయడంలో నిర్లక్ష్యం దుర్మార్గం అన్నారు. రైతులను పరామర్శించి భరోసా ఇచ్చారు. నష్టపోయిన ప్రతి ధాన్యం గింజకూ ప్రభుత్వం బాధ్యత వహించాలని, తక్షణమే పరిహారం ప్రకటించాలన్నారు. పరిహారం రైతు చేతికి అందే వరకు తోడుగా ఉంటామని వర్ల కుమార్ రాజా భరోసా ఇచ్చారు.



# ఒక్క ఛాన్స్ అన్నాడు... మోసం చేసాడు

**- మోసగాడు జగన్‌ను ఇంటికి పంపాలి**

**- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమండ్రి (చైతన్యరథం):** ఒక్క ఛాన్స్ ఇవ్వండి సుపరిపాలన ఎలా ఉంటుందో చూపిస్తానని జగన్ ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పిన మాటని, ఆ మాటను పక్కన పెడితే జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న వింత నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాల తీరు, పాలనా విధానం చూస్తుంటే రాష్ట్రంలో ఎవరూ బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని, ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు మోసం చేశాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ మండిపడ్డారు. స్థానిక 37వ డివిజన్లో తెలుగు యువత నగర అధ్యక్షుడు, డివిజన్ ఇన్‌ఛార్జ్ ఉర్లంకల లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు పర్యవేక్షణలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. నాలుగేళ్ల పాలనలో బలహీన వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. బలహీన వర్గాల మాన, ధనః, ప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. ఆదరణ పథకం ద్వారా చంద్రబాబునాయుడు ఎంతోమందికి ఉపాధి కల్పిస్తే జగన్ దానిని తీసేశాడన్నారు. పాదయాత్రలో ముద్దులు పెట్టుకున్నాడని, అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ చేయిచ్చాడన్నారు. ప్రజలను నానా తిప్పలు పెడుతున్న సీఎం జగన్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.



నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రభుత్వం సామాన్యుడిపై పెను భారం మోపిందని మండిపడ్డారు. పెరిగిన ఖర్చులతో బతకడం కష్టంగా మారిందన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలపై ఎటువంటి భారం లేకుండా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామని, జగన్ 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచేశాడని... బిల్లు పట్టుకుంటే షాక్ కొడుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నుల భారం తగ్గించడం జరుగుతుందన్నారు. రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీని ప్రజలు శాశ్వతంగా నమ్మబోరని, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ పతనమై తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్ డిమాండ్**

**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, కృష్ణ, ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు జిల్లాలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా రైతులు రైతులు తీవ్ర నష్టపోయారని అన్నారు. అకాల వర్షాల కారణంగా పత్తి, మిర్చి, వరి, శెనగ, మినుమలు వంటి పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని, తుఫాను హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం రైతుల్ని అప్రమత్తం చేయకపోవడం దుర్మార్గమన్నారు. చేతికొచ్చిన పంట వర్షం కారణంగా నేలపాలు కావడంతో నేడు అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు రైతులకు ప్రత్యేక బడ్జెట్ పెట్టి ఆదుకోవడం అసెంబ్లీలో వాళ్లకి ప్రత్యేకంగా తీర్మానాలు పెట్టి నష్టపోయిన రైతులకు ఏ విధంగా ఆదుకోవాలో ఆ విధంగా ఆదుకున్నారు. కానీ ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి తాడేపల్లి కొంపలో కూర్చొని రైతుల గురించి ఒక్కరోజు కూడా సమీక్షలు చేయలేదు. ఈ ప్రభుత్వం ఉందా లేదా అనే పరిస్థితి కనబడుతోంది. రాష్ట్రాన్ని ఎట్లా దోచుకోవాలి? ఎట్లా టిడిపి కార్యకర్తలు మీద అక్రమ కేసులు పెట్టాలి ఎట్లా జైలు పెట్టాలని ఆ దుర్మార్గపు ఆలోచనలే తప్ప అభివృద్ధి ఆలోచనలు ఒకటి కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదు. ఈరోజు రైతులు ఆదుకునే విషయంలో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తెలుగుదేశం క్యాడర్లోకి టెలికాన్ ఫ్రెండ్స్ లు పెట్టి దశ దిశ చేయటం జరుగుతుంది. కానీ ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.



తుఫాను నేపథ్యంలో నష్టపోయిన రైతుల నుంచి భేషరతుగా ధాన్యం సేకరించాలని, భారీ వర్షాలు కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ధారునాయక్ డిమాండ్ చేశారు.

# తుఫాన్ షెల్టర్ లలో సచివాలయాలు : వర్మ

**-సముద్ర అలలు ఉధృక్తం అయితే మత్స్యకారులు ప్రాణాలు గల్లంతు**

**పిఠాపురం (చైతన్యరథం):** తుఫాన్ కారణంగా సముద్ర కోతకు గురైన తీరప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే వర్మ సందర్శించారు. తీర గ్రామాలైన ఉప్పాడ, కోనపాపపేట, సూరంపేట, మయపట్నం, మూలపేట గ్రామాలు రాకాసి అలలు తాకడంతో పలు గృహాలు సముద్ర కోతకు గురైనాయి, చంద్రబాబు నాయుడు హాయాంలో మత్స్యకారులకు తుఫాన్ సమయంలో రక్షణ కొరకు మూలపేట, అమీనాబాద్, ఉప్పాడ గ్రామాలలో తుఫాన్ షెల్టర్స్ నిర్మించడం జరిగింది. ఈ సైకో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4కోట్లతో నిర్మించిన మూలపేటలో గల పునరావాస కేంద్రాన్ని నెలకు 50వేలు చొప్పున కెఎస్ఈజెడ్ సంస్థవారికీ అద్దెకి ఇచ్చారు. అదే విధంగా 4కోట్లతో నిర్మించిన యండపల్లి గ్రామంలో గల మల్టీపర్పస్ హాల్‌ను కూడా సచివాలయ కార్యాలయంగా మార్చేసారు. తుఫాన్ ఉధృక్తం అయితే మత్స్యకారులు ప్రాణాలకు రక్షణ కల్పించేవారు లేరని అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో 50 కేజీలు సన్న బియ్యం ఉప్పాడ, అమీనాబాద్, కొనపాపపేట, సురాడ పేట మయపట్నం గ్రామాలకు చెందినా అన్ని కుటుంబాలకు, అని కులాలు వారికీ ఇచ్చేవారమని, ఎవరైతే పునరావాస కేంద్రాలుకు వస్తారో వారికే 25 కేజీలు బియ్యం ఇస్తారని అంటున్నారు, ఇది చాలా భాదకారం, గ్రామంలో అందరికీ 50 కేజీలు అందించాలని డిమాండ్ చేసారు. పునరావాస కేంద్రాలలో పిల్లలకు కావాల్సిన పాలు, బ్రెడ్ మరియు పడుకోడానికి కావాల్సిన చాపలు కాని, రగ్గులు కాని ఏర్పాటు లేవని, వీరందరినీ స్కూల్ లో పంపించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా మత్స్యకారులకు వ్యతిరేకం అని అన్నారు. తుఫాన్ భాదితులకు కనీసం భోజనం పెట్టాలేరా ? తుఫాన్ పై ప్రభుత్వానికి సన్నద్ధతా లేదని, బాదితులకు సాయం లేదా అని అడిగారు. భాదిత గ్రామాల ప్రజలతో నేరుగా మాట్లాడిన చంద్రబాబు నాయుడు, కష్టాలో ఉన్న ప్రజలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, పెరిగిన సాగు ఖర్చులు ద్రుష్టిలో పెట్టుకొని వైసీపీ ప్రభుత్వం నేడు పరిహారం అందించాలని పిఠాపురం తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేసింది. వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకొని, కెరటాలు ఉవ్వెత్తున ఎగిసిపడతున్నాయి. మత్స్యకార కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి, మత్స్య కార కుటుంబాలకు 50 కేజీలు బియ్యం, ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాని డిమాండ్ చేసారు. తెలుగుదేశం ప్రభుత్వం హయంలో తుఫాన్ సమయంలో తీర ప్రాంత ప్రజలకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలుగా గల తుఫాన్ షెల్టర్ లను వైసీపీ ప్రభుత్వం సచివాలయలుగా మార్చేసి మత్స్యకార కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేసారు, తక్షణమే తుఫాన్ షెల్టర్ లను అప్పగించవలెనని మత్స్యకారులతో కలిసి సముద్ర ఒడ్డున మాజీ ఎమ్మెల్యే వర్మ నిరసన తెలియజేశారు.



## జగన్ పాలనలో అధ్వానంగా మారిన శ్రీవారి అన్నప్రసాదం

**- భక్తులకు నాసిరకం భోజనం పెట్టడం దుర్మార్గం**

**- ఈవో, ఛైర్మన్ వెంటనే రాజీనామా చేయాలి**

**- తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు డిమాండ్**



**తిరుపతి (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి టిటిడి పవిత్రతను మంట కలుపుతోందని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామివారి భక్తులకు నిత్యాన్నదానంలో నాసిరకం భోజనం పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో, నాణ్యత ప్రమాణాలు పాటించడంలో ఈవో. ధర్మారెడ్డి, ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి పూర్తిగా విఫలమైయారని ధ్వజమెత్తారు. భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న ఈవో ధర్మారెడ్డి వెంటనే రాజీనామా చేయాలని రవినాయుడు డిమాండ్ చేశారు. కళ్లకు అద్దుకుని, ఆ దేవదేవుడు అందించినదిగా తిరుమల శ్రీవారి భక్తులు భావించే అన్నప్రసాదం పరమ అధ్వానంగా తయారైందని, ఇందుకు బోర్డు ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదశాలలో తమకు నాసిరకమైన భోజనం పెట్టడంపై భక్తులు ఆందోళన దిగడం బాధాకరమన్నారు. తిరుమల వెళ్లే ఆర్టీసీ చార్జీలు పెంచేశారు. క్యూలైన్లలో భక్తులకు టిఫిన్, పిల్లలకు పాలు ఇవ్వడం ఆపేశారు. లడ్డూ నాణ్యత తగ్గించి ధర పెంచేశారు. రూము రెంట్ వంద నుంచి వెయ్యి చేయడం వంటివన్నీ శ్రీవారికి భక్తులను దూరం చేసే కుట్రలు కావా? తిరుమల కొండపై జరుగుతున్న అవినీతికి ఇదే నిదర్శనమని అన్నారు. నాడు భక్తుల సౌకర్యార్థం నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) స్వామివారి భక్తుల కోసం నిత్యాన్నదానాన్ని ప్రారంభించారని అన్నారు. కానీ నేడు వైసీపీ ప్రభుత్వం దాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని వెదవ పనులు నేడు ఈ సైకో జగన్మోహన్ రెడ్డి చేయిస్తున్నాడని, జగన్ రెడ్డికి తిరుమల వెంకన్నపై ఏమాత్రం నమ్మకం, గౌరవం లేదన్నారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని మొదటి నుంచి వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉందన్నారు. సొంత బంధువులను బోర్డు ఛైర్మన్ లుగా చేసుకొని తిరుమల తిరుపతి దేవస్థానం సంపదను దోచుకుంటున్నారని రవినాయుడు మండిపడ్డారు. భక్తుల మనోభావాలను సైతం రాజకీయం చేసేలా టీటీడీ ఛైర్మన్ మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భక్తులకు కల్పించే భోజన సదుపాయం విషయంలో టిటిడి రాజీ పడడం సమంజసం కాదని, నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్ లో ఉండే భక్తుల కోసం అల్పాహారం, భోజనం అందించాలని డిమాండ్ చేశారు. నాసిరకమైన భోజనం అందించినందుకు వెంటనే ఈవో, ఛైర్మన్ భక్తులకు క్షమాపణ చెప్పాలన్నారు.

## తుఫాన్ బాధితులకు అండగా టీడీపీ శ్రేణులు

**- మిచౌంగ్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు**

**- వెల్లడించిన పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ**



**పల్నాడు (చైతన్యరథం):** జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సహాయక చర్యలు చేపట్టి తుఫాన్ బాధితులకు అండగా నిలవాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ తుఫాను ముప్పు పొంచి ఉందని విపత్తుల సంస్థ హెచ్చరించినందున జిల్లాలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సహాయ చర్యల్లో పాల్గొనాలని కోరారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో టిడిపి శ్రేణులు గ్రామీణ ప్రాంతాలు సైతం బాధ్యత వర్గాలకు అండగా నిలిచి చేతనైన సహాయాన్ని చేయాలని సూచించారు. తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని, పల్నాడు జిల్లాలో మిర్చి, కంది, మినుము, పెసర, మొక్కజొన్న, పంటలతోపాటు చెరువు ఆయకట్టు కింద వరి పంట సాగు చేస్తున్నారని, తుఫాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం పక్కా ప్రణాళికతో రైతులకు నష్టం జరగకుండా చూడాలని పల్నాడు జిల్లా అధికారులను ఆయన కోరారు. విపత్తులో బాధితులను ఆదుకోవడం మన అందరి బాధ్యత ఉందని, బాధ్యత ప్రజానీకాన్ని అన్ని విధాల ఆదుకునేందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలని జీవి ఆంజనేయులు కోరారు. ఈ సారైనా నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే స్పందించి నష్ట పరిహారం చెల్లించాలనీ, గత తుఫాను సమయంలో రైతులను ఆదుకోవడంలో విఫలమైందని జీవీ ధ్వజమెత్తారు.

## బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి




**- అనంతపురం టీడీపీ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు**

**అనంతపురం (చైతన్యరథం):** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం బీసీల వెన్ను విరుస్తోందని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీల వెన్ను విరుస్తున్న జగన్ రెడ్డి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తాడు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల క్రిష్ణయ్య, రాష్ట్ర పార్టీ కార్యదర్శి తలారి ఆదినారాయణ, దేవళ్ళ మురళి, దలవాయి వెంకటనారాయణ, గంగలకుంట రమణ, పోతులయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 74 మంది బీసీ నేతలని హతమార్చడం జరిగిందని 5000 మంది బీసీ నేతలపై దాడులు చేసి అక్రమ కేసులో నిర్బంధించారని ప్రశ్నించే బీసీ నేతలపై ఆస్తులు ధ్వంసం చేయడం పనిగా పెట్టుకున్నారని రాష్ట్రంలో బీసీలకు రక్షణ లేకుండా పోతుందని ఇంకా ఎంతకాలం బీసీలపై దాడులు కొనసాగిస్తారని త్వరలోనే మీకు బీసీలు గుణపాఠం చెప్తారని ఆయన వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తాడు.

ఈ కార్యక్రమంలో కుంచపు వడ్డే వెంకటేష్, వడ్డే వన్నూరు , కనుమ చౌడయ్య, బ్యాల నాగేంద్ర, కొయ్యగూర పెద్దన్న, అదిశేషు, నరేంద్రకుమార్ యాదవ్ ,చంద్ర, బాల వెంకటేష్ నాయుడు, నారాయణ స్వామి, ఓబుళపతి మల్లికార్జున, పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మిచాంగ్ తుపాన్ ప్రభావంతో

# నీట మునిగిన పంట పొలాలు

- మిచాంగ్ తుపాన్ ప్రభావంతో ఆంధ్ర రాష్ట్ర మొత్తం నీళ్లల్లో నానతా ఉంది
- పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం (చైతన్యరథం):** ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఆంధ్ర రాష్ట్ర మొత్తం నీళ్లల్లో నానతా ఉందని, చేతికి అందించిన పంట నీట మునగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆయన మచిలీపట్నం నియోజకవర్గం గుండు పాలెం, చిన్నాపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. **కొల్లు రవీంద్ర మాట్లాడుతూ....**ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఈ రోజు రైతాంగం కళ్ళలో నీళ్లు కనబడుతున్నాయి. ఎంతగానో కష్టపడి పంట పండించుకుని ధాన్యం ద్వారా శ్రమకి ఫలితం వస్తుందినే సమయానికి తుఫాను వలన మొత్తం కూడా నీళ్లుపలు అయింది. దాదాపు వరి పండం దక్కింది పడిపోయి నీళ్లలో తేలుతు ధాన్యం కుళ్ళు పోతుంది. ఇది కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే. గతంలో కూడా మేము చాలాసార్లు చెప్పాము. కాలువల్లో ఎప్పటికప్పుడు మట్టి తీయకపోవడం వలన ఎక్కడకక్కడ నీరు నిలిచిపోయి పంట పొలాలు పడిపోయే దానికి కారణమయ్యింది. గత నాలుగున్నర సంవత్సరాలుగా ఎక్కడ కూడా ఒక చెంచాడు మట్టి తీయలేదు. గత టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు జూన్ మాసం కల్లా నీళ్లు ఇచ్చి సెప్టెంబర్ అక్టోబర్ మాసానికి పంటపొలాలు చేతికందే విధంగా చేశారు. దాని ద్వారా నవంబర్, డిసెంబర్ లో వచ్చే తుఫాన్లు తప్పించుకునే దానికి ఆలోచన చేశారు. నీళ్లు సకాలంలో అందించడానికి పట్టిసీమ ప్రాజెక్టును ముందుకు నడిపిస్తే ఈ ప్రభుత్వం దానిని విస్మరించి ప్రాజెక్టును నీరుగార్చింది. ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న అంబటి రాంబాబుకి అసలు ఆ శాఖ కోసం కనీసం అవగాహన లేకపోవడం దౌర్భాగ్యం. పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులను నీరుగార్చడం వలన సకాలంలో నీళ్లు అందించక చేతికందిన పంటను కోల్పోయారు రైతన్నలు. గత ప్రభుత్వంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు ముందుగానే వాళ్ళకి రేషన్ ఇచ్చి, నిత్యాసర సరుకులు ఇచ్చి ఆదుకునేది. ఈరోజు కనీసం వచ్చి పలకరించే నాధుడు లేకపోవడం బాధాకరం. ధాన్యం నష్టపోయిన రైతం గాని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. రైతాంగం పక్షాన పోరాటం కోసం తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందుంటుంది.

**కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మాట్లాడుతూ..**
తుఫాను కారణంగా కృష్ణాజిల్లాలో రైతాంగం మొత్తం బోరున విలపిస్తుంది. దీనికి కారణం ప్రభుత్వమే. రైతులకు అనేక కండిషన్లో పెట్టి, జిపిఆర్ఎస్ అనే సిస్టమును తీసుకొచ్చి, అది అయితే కానీ ప్రభుత్వం సబ్సిడీ కింద తీసుకొని పరిస్థితి. రైతులని నట్టేటే ముంచే ప్రభుత్వం వైసీపీ. రైతులకి కండిషన్స్ పెట్టకుండా వారికి నచ్చే మిల్లల్లో ధాన్యాన్ని అమ్ముకునే విసులుబాటు తక్షణమే కల్పించాలి. ప్రతి రైతు ఎకరానికి 30 నుంచి 40 వేల రూపాయల వరకు నష్టపోతున్నాడు.

**మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..**
చేతికి అందిన పంటని సరైన సమయంలో ప్రభుత్వం సాకారం అందించక పోవడంతో తుఫాను వచ్చి పంట పొలాలని నీట మునిగిపోతున్నాయి. కోతకొచ్చిన పంటని కొత మిషన్ల ద్వారా సరైన సమయానికి ప్రభుత్వం సహాయం అందించి కోయించినట్లయితే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదు.మాజీ జడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్,కాగిత గోపాలరావు, లంకె శేషగిరి,, సలీం,వన రాజు,చిన్నం శేఖర్, లింగం విజయ్, రాయన శివ, పిన్నింటి అయ్యప్ప తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట (చైతన్యరథం) :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పైమిగ్జెమ్ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపునున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. టిడిపి శ్రేణులు సహాయ కార్యక్రమంలో పాల్గొనాలని రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్న కారణంగా ఆందోళన కలిగిస్తుందని ఇప్పటికే మెట్ట ప్రాంతంలో తీవ్ర వర్షాభావంతో పుష్కర ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా ఉన్న కారణంగా 35 వేల ఎకరాలు ఎండిపోయిందని మిగతా ప్రాంతంలో కోతకు వచ్చిన దశలో ఉన్న వరి పైర్లు అకాల వర్షాలతో మునిగిపోయి రైతును తీవ్ర నష్టాలకు గురిచేస్తున్న కారణంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలుల వలన కరెంటు వైర్లు తెగిపడే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని వాతావరణం తడిగా ఉండటం వలన ఎలక్ట్రికల్ వైర్లు వల్ల కరెంట్ షాక్ వచ్చే చెట్లను ఇంటి గేట్లను నేరుగా తాకవద్దని తెలియజేశారు. తుఫాను తీవ్ర రూపం దాల్చడంతో ప్రభుత్వం తగు సహాయ చర్యలు చేపట్టాలని నెహ్రూ కోరారు.

## పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



**మైలవరం (చైతన్యరథం):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి లో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు రైతులతో కలిసి మంగళవారం నాడు పరిశీలించారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిని నెలకు వొరిగిన వరి పంట పొలాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ, తుఫాను ప్రభావంతో పంటలు నీట మునిగి, గాలులకు నేలవాలి రైతుల పూర్తిగా నష్టపోయారు అని విచారం వ్యక్తం చేశారు. దేశానికి పట్టెడన్నం పెట్టాలన్న ఉద్దేశంతో కష్టపడే రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. కొత్తూరు తాడేపల్లి లో 2వేల ఎకరాల వరకు పంట దెబ్బతిన్నదని, అధికార యంత్రాంగం దెబ్బతిన్న పంటలను, రైతుల వివరాలను త్వరితగతిన నమోదు చేసి రైతును ఆదుకోవాలన్నారు. ఎకరానికి 30 నుండి 35 వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి.. చేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బ తినడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఇంజన్లతో నీరు పెట్టిన రైతులకు ఎకరానికి ఐదు నుంచి పదివేల రూపాయలు అదనపు ఖర్చు అయిందని రైతులు దేవినేని ఉమా కు మొర పెట్టుకున్నారు. పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఉదారంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్ వేగవంతంగా చేయండి



**- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**

**గుంతకల్లు (చైతన్యరథం):** మండలం క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో తన క్యాంప్ కార్యాలయం నందు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ సమావేశం నిర్వహించడం జరిగింది...జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రతి బూత్ నందు ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి రిజిస్ట్రేషన్ వేగవంతంగా చేసి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మీకు ఏమైనా టెక్నికల్ సమస్యలు ఎదురైనప్పుడు రాష్ట్ర కార్యాలయం కేటాయించిన హెల్ప్ లైన్ నెంబర్‌కు, క్లస్టర్ వారుగా నియమిం చిన ఐటీడీపి సభ్యులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకొని టిడిపి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడాలని, టీడీపీ బడుగు బలహీనవర్గాలకు చెందినదని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను, బూత్ ఇంచార్జ్‌లను టీడీపీ కుటుంబ సభ్యులను తగిన న్యాయం చేస్తుందని ఈ విషయం దృష్టిలో పెట్టుకొని ప్రతి బూత్ లో ఉన్న నాయకులు బూత్ ఇంచార్జ్ లకు తోడుగా ఈ కార్యక్రమంలో పాల్గొని సంక్షేమ పథకాలు వివరించి బాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండలం క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జ్ లు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షం లోను ఆగని నరేంద్రుడి సంకల్పం

- పేదల ఆకలి తెర్చడమే ధ్యేయం
- జోరు వర్షం లో కూడా కొనసాగిన అన్న క్యాంటీన్
- 395 రోజులుగా నిరంతరాయంగా కొనసాగు తున్న అన్న క్యాంటీన్

**బాపట్ల (చైతన్యరథం):** స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 395వ రోజు దాదాపు 300 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.



## పంట పొలాలను పరిశీలించడానికి వచ్చిన ఆర్డీవోని నిలదీసిన మాజీ చైర్మన్



**కొల్లూరు (చైతన్యరథం):** మండలం, కొల్లూరు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పంట పొలాలను పరిశీలించడానికి వచ్చిన ఆర్డీవో ని కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ మురళీకృష్ణ నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ వల్ల వచ్చిన అకాల వర్షం వల్ల పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి. కొల్లూరు మండలంలో మొత్తం 6 డ్రైన్‌లు ఉన్నాయి. ఆ డ్రైన్లు, పంట కాలువలు, పూడిక తీయడానికి టెండర్ పిలిచారు. కానీ పని మాత్రం జరగలేదు. అదే ఆ పనులు చేసుంటే పంట పొలాల్లో ఉన్నటువంటి నీరు బయటకు వెళ్లిపోయి కనీసం రైతుకి ఉపయోగకరంగా ఉండి ఉండేది. ప్రభుత్వం పంట నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకోవాలి. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే దగ్గరుండి కొనాలి అని డిమాండ్ చేశారు.

## ఇండోనేషియా అగ్నిపర్వతం పేలిన ఘటనలో పెరుగుతున్న మృతుల సంఖ్య



**జకార్తా:** ఇండోనేసియాలోని మౌంట్ మరపి అగ్ని పర్వతం బద్దలైన ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. గల్లంతైన 12 మందిలో ఇద్దరు పర్వతారోహకుల మృతదేహాలను సోమవారం రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. "ఆదివారం 75 మంది పర్వతారోహకులు మౌంట్ మరపి అగ్ని పర్వతం ఎక్కేందుకు వెళ్లారు. అదే సమయంలో విస్ఫోటనం జరగడంతో 11 మంది పర్వతారోహకులు మృతి చెందారు. 50 మందిని రెస్క్యూ బృందాలు కాపాడాయి. సోమవారం మరో ఇద్దరిని రక్షించాయి. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలను సోమవారం రాత్రి రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా ప్రమాద స్థలానికి దగ్గర్లోనే ఉన్నారనే సమాచారం ఆధారంగా వారు కూడా మృతి చెంది ఉంటారని భావిస్తున్నాం. వారి మృతదేహాలను కనుగొనేందుకు గాలింపు ముమ్మరం చేశాం" అని స్థానిక పోలీసు అధికారి ఈదీ మర్దియాంటో తెలిపారు. ఇదీ చదవండి: పాక్‌లో మరో ఖలిస్థానీ ఉగ్రవాది మృతి...! ఇండోనేషియా జియోలాజికల్ శాఖ సమాచారం ప్రకారం... మౌంట్ మరపి దేశంలోనే మూడో అతి పెద్ద అగ్ని పర్వతం. దీని చుట్టుపక్కల మూడు కిలోమీటర్ల పరిధి వరకు జన సంచారం నిషేధం. పర్వతారోహణకు వెళ్లేవారు ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆదివారం పరిమితికి మించి ఎక్కువ మంది పర్వతారోహకులు అక్కడికి వెళ్లడం వల్లనే ప్రాణ నష్టం అధికంగా ఉందని అధికారులు భావిస్తున్నారు. అగ్ని పర్వతం విస్ఫోటనం తర్వాత బూడిద మూడు వేల మీటర్ల ఎత్తు వరకు వ్యాపించింది. దీంతో ఆ ప్రాంతంలో పూర్తిగా చీకట్లు కమ్ముకున్నాయని, లావా పరిసర ప్రాంతాలకు విస్తరించడంతో సహాయక చర్యలకు ఆటంకం కలిగిందని అధికారులు తెలిపారు.

## ఇజ్రాయెల్ అణుస్థావరంపై

# దాడికి హమాస్ యత్నం

**గాజా:** అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన రాకెట్ దాడుల తీవ్రత ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. ఇజ్రాయెల్ అణుదాడి సామర్థ్యమున్న క్షిపణులను భద్రపర్చిన ఓ స్థావరానికి అత్యంత సమీపంలోనే కొన్ని రాకెట్లు పడినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ పత్రిక కథనంలో వెల్లడించింది. మధ్య ఇజ్రాయెల్‌లోని స్డోట్ మిచా వైమానిక స్థావరంలో జెరిఖో అణు క్షిపణులను, ఇతర సున్నితమైన ఆయుధాలను భద్రపర్చారు. ఇక్కడ భారీ రాడార్ వ్యవస్థ, ఒక గగనతల రక్షణ వ్యవస్థ బ్యాటరీ ఉన్నాయి. ఇది గాజాకు దాదాపు25 మైళ్ల దూరంలో ఉంది. అక్టోబర్ 7న హమాస్ ప్రయోగించిన కొన్ని రాకెట్లు ఈ కేంద్రానికి అత్యంత సమీపంలోని మైదాన ప్రాంతంలో పడ్డాయి. అక్కడ ఉన్న ఎండుగడ్డి కాలిపోవడంతో భారీగా మంటలు వ్యాపించాయి. ఈ దాడులకు ఇజ్రాయెల్ దీటుగా స్పందించినట్లు తెలుస్తోంది. అడవుల్లో కార్చిచ్చులను గుర్తించేందుకు రోదసీలో ఉన్న అమెరికా నాసా ఉపగ్రహం ఒకటి ఈ మంటలను గుర్తించింది. దాదాపు 40 ఎకరాల్లో మొక్కలు, చెట్లు ఈ మంటల్లో కాలిపోయాయి. కానీ, ఈ అగ్నిజ్వాలలు ఆయుధాగారాల వద్దకు చేరలేదు. వాస్తవానికి ఇజ్రాయెల్ ఇప్పటి వరకు తమ వద్ద అణ్వాయుధాలు ఉన్న విషయాన్ని బహిరంగంగా అంగీకరించలేదు. ఈ స్థావరం ఉపగ్రహ చిత్రాలు పరిశీలించి... ఇక్కడ నిర్మాణాలను అంచనా వేసిన నిపుణులు ఇజ్రాయెల్ వద్ద కొన్ని అణ్వాయుధాలు ఉన్నాయని బలంగా విశ్వసిస్తున్నారు. ది ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ 'సైంటిస్ట్స్‌కు చెందిన న్యూక్లియర్ ఇన్ఫర్మేషన్ ప్రాజెక్టుకు చెందిన హాన్స్ క్రిస్టెన్సన్ మాట్లాడుతూ ఇజ్రాయెల్ వద్ద దాదాపు 50 వరకు



జెరిఖో క్షిపణులు ఉన్నట్లు అంచనావేస్తున్నామని చెప్పారు. వీటిని భద్రపరిచేందుకు నేలమాళిగలు కూడా ఇక్కడ ఉన్నాయి. స్డోట్ మిచా సైనిక స్థావరాన్ని 1962 నుంచి ఇజ్రాయెల్ ఉపయోగిస్తోంది. వేల ఎకరాల్లో ఈ స్థావరం విస్తరించి ఉంది. హమాస్ గాజా పట్టి నుంచి ప్రయోగించిన రాకెట్లు కచ్చింగా లక్ష్యాలను ఛేదించలేవని.. వీటి వల్ల ఈ స్థావరానికి ముప్పు వాటిల్లే అవకాశం లేదని న్యూయార్క్ టైమ్స్ కథనం అభిప్రాయపడింది. ఇజ్రాయెల్ వాయుసేన స్థావరాలను హమాస్ లక్ష్యంగా చేసుకోవడం ఇదే తొలిసారి కాదు. ?011లో "ఆపరేషన్ గార్డియన్ ఆఫ్ ది వాల్స్' సమయంలో కూడా హమాస్ పలు వైమానిక స్థావరాలపై దాడులు చేసింది. అక్టోబర్1వ తేదీన దాదాపు 3000 మంది హమాస్ సభ్యులు ఇజ్రాయెల్‌పై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా సుమారు 1200 మందిని హత్య చేసి... 240 మందిని బందీలుగా పట్టుకెళ్లారు. మృతులు, బందీల్లో భారీ సంఖ్యలో విదేశీయులు కూడా ఉన్నారు. తాజాగా వీరిలో కొంత మందిని ఇటీవల వదలిపెట్టారు.

## హమాస్ సొరంగాల్లోకి కృత్రిమ వరద

### - ఇజ్రాయెల్ కొత్త ఎత్తుగడ



**టెల్ అవీవ్:** ఇజ్రాయెల్ దళాలకు గాజాలో పెద్ద తలనొప్పిగా మారిన హమాస్ సొరంగాలను నీటితో నింపేసేందుకు యత్నాలు మొదలయ్యాయి. ఈ ఎత్తు ఫలిస్తే... సొరంగాల్లో నక్కిన హమాస్ దళాలు మొత్తం ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు రావాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఇజ్రాయెల్ అంచనావేస్తోంది. తాజాగా ఈ వ్యూహంలో భాగంగా ఐడీఎఫ్ దళాలు భారీ నీటి పంపులను సొరంగాల వద్దకు చేరుస్తున్నాయి. ఈ విషయాన్ని అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. నవంబర్ మధ్య నాటికి కనీసం ఐదు భారీ పంపులను అల్-షతి శరణార్థి శిబిరానికి ఒక కిలోమీటర్ దూరంలోకి చేర్చాయి. ఈ పంపులతో గంటకు వేల క్యూబిక్ మీటర్ల నీటిని సొరంగాల్లోకి పంపించొచ్చు. ఈ రకంగా కొన్ని వారాల్లోనే సొరంగాలను పూర్తిగా నింపేసే అవకాశం ఉంది. కాకపోతే బందీల విడుదల పూర్తికాక ముందే ఈ వ్యూహాన్ని ఇజ్రాయెల్ అమలు చేస్తుందా అనేది స్పష్టంగా తెలియడంలేదు. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఎందుకంటే బందీలను సొరంగాల్లోనే సురక్షితంగా ఉంచామని గతంలో హమాస్ ప్రకటించింది. మరోవైపు అమెరికా అధికారులు కూడా ఇజ్రాయెల్ ఈ సొరంగాలను నిరుపయోగంగా మార్చాలని చూస్తోందని... దీనికి అనేక మార్గాలను పరిశీలిస్తోందని వెల్లడించారు. ఖాన్ యూనిస్‌పై ఇజ్రాయెల్ దృష్టి... 'హమాస్ కార్యకలాపాలకు కీలకమైన ఖాన్ యూనిస్ పట్టణ సమీపానికి ఇజ్రాయెల్ బలగాలు చేరుకున్నాయి. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మీడియా ధ్రువీకరించింది. ఈ నగరంలోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడీఎస్ దళాలు వెల్లడించాయి. భారీ ట్యాంకులు, సాయుధ వాహనాలు, బుల్‌డోజర్లను సోమవారం ఖాన్ యూనిస్ వద్దకు తరలించారు. తాజా పోరాటం పాలస్తీనా వాసులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ఐరాస సంస్థ గాజా విభాగం అధిపతి థామస్ వైట్ ఈ పరిస్థితిపై స్పందించారు. "మరో విడత వలసలు మొదలయ్యాయి. ఇప్పటికే నెలకొన్న సంక్షోభ పరిస్థితులు సమయం గడిచేకొద్దీ మరింతగా దిగజారుతున్నాయి" అని పేర్కొన్నారు. 'హమాస్‌లో ఖాన్‌యూనిస్ పట్టణానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ సంస్థ కీలక నాయకులైన యాహ్యా సిన్‌వార్, మహమ్మద్ డెయిఫ్ ఇక్కడి శరణార్థి శిబిరాల్లోనే పుట్టారు. వీరు ఈ నగరం కేంద్రంగానే కార్యకలాపాలు నిర్వహించి హమాస్‌లో వేగంగా ఎదిగారు. తాజాగా ఈ నగరంపై ఇజ్రాయెల్ దృష్టి సారించింది.

## మా దేశీయులను సైన్యంలోకి తీసుకోవద్దు...

## రష్యాను కోరిన నేపాల్



**కాఠ్‌మాండు:** తన దేశీయులను సైన్యంలోకి తీసుకోవద్దని రష్యాను నేపాల్ కోరింది. ఇప్పటికే సైన్యంలో విధులు నిర్వర్తిస్తోన్న వారిని తిరిగి తమ దేశానికి పంపివేయాలని అభ్యర్థించింది. ఈ మేరకు నేపాల్ విదేశాంగశాఖ వెల్లడించింది. నేపాల్‌కు చెందిన గూర్ఖాలకు ధైర్యసాహసాలు ఎక్కువంటారు. వారిని పోరాట యోధులుగా పిలుస్తారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి నేపాలీ గూర్ఖాయువకులు రెండు పక్షాల తరపునా పోరాడుతున్నారు. రష్యా ఆర్మీలో సేవలు అందిస్తోన్న ఆరుగురు గూర్ఖాల మృతి చెందడంతో నేపాల్ నుంచి ఈ అభ్యర్థన వచ్చింది. 'వెంటనే ఆ మృతదేహాలను స్వదేశానికి పంపించాలని మేం రష్యా ప్రభుత్వాన్ని కోరాం. అలాగే వారి కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని అడిగాం' అని విదేశాంగ శాఖ వెల్లడించింది. రష్యా సైన్యంలో పనిచేస్తూ... ఉక్రెయిన్ చేతిలో బందీగా మారిన నేపాల్ పౌరుడి విడుదలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పింది. యుద్ధంలో పాల్గొంటున్న ఏ దేశ సైన్యంలోనూ చేరొద్దని తన పౌరుల్ని కోరింది. నేపాల్ ప్రకటనపై ప్రస్తుతం రష్యా నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. రష్యా సైన్యం తరపున 150-200 మంది నేపాలీలు పోరాడుతున్నట్లు సమాచారం. నెలకు మూడు నుంచి నాలుగు లక్షల నేపాలీ రూపాయల వేతనం, ఏడాది పాటు పోరాడితే రష్యన్ పౌరసత్వం ఇస్తామంటూ అధ్యక్షుడు పుతిన్ ఇచ్చిన హామీ వారిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. పేద హిమాలయ దేశమైన నేపాల్ నుంచి గూర్ఖాలు 200 ఏళ్లుగా బ్రిటిష్, భారత సైన్యాల్లో సేవలందిస్తున్నారు. ఆ మేరకు మూడు దేశాల మధ్య ఒప్పందం ఉంది. అయితే రష్యాతో నేపాల్‌కు అలాంటి ఒప్పందమేమీ లేదు. అయితే స్వదేశంలో తగినన్ని ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతున్న నేపాలీ సర్కారు- విదేశీ అవకాశాలను వెతుక్కోవద్దని యువతకు చెప్పలేకపోతోంది. కొవిడ్ సమయంలో, అనంతర కాలంలో నేపాలీ పర్యాటక రంగం కుదేలైంది. దాంతో యువత విదేశాల్లో ఉపాధి అవకాశాలు వెతుక్కుంటోంది. పశ్చిమాసియా, దక్షిణకొరియా, మలేసియా వంటి దేశాల్లో వారు కూలీలుగా పనిచేస్తున్నారు. మరోపక్క యుద్ధంలో మరణించిన నేపాలీలను ఖననం(వారిది దహనం చేసే సంప్రదాయం) చేస్తున్నారనే వార్తలు, హామీ ఇచ్చిన వేతనాల్లో నాలుగో వంతే చెల్లించడం వంటి కారణాలతో అక్కడి వారిని వెనక్కి తీసుకురావాలంటూ ప్రభుత్వంపై సైనికుల తల్లిదండ్రులు ఒత్తిడి తీసుకువస్తున్నారు.

## పాకిస్తాన్‌లో మరో ఖలీస్థానీ ఉగ్రవాది మృతి

**లాహోర్:** పాకిస్థాన్‌లో మరో ఖలిస్థానీ ఉగ్రవాది మృతి చెందాడు. ఖలిస్థానీ లిబరేషన్ ఫోర్స్, ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్ (ఐఎస్‌వైఎఫ్) సంస్థలకు చీఫ్ అయిన లఖఖ్‌బీర్ సింగ్ రోడే డిసెంబర్ ́న గుండెపోటుతో మరణించాడు. అతడిని భారత ప్రభుత్వం గతంలోనే ఉగ్రవాదిగా ప్రకటించింది. రోడే మరణాన్ని భారత్‌లో ఉంటున్న అతడి సోదరుడు జస్‌బీర్ సింగ్ ధ్రువీకరించాడు. కెనడాలో ఉంటున్న లఖ్‌బీర్ కుమారుడి నుంచి తనక ఈ సమాచారం అందిందని పేర్కొన్నాడు. పాక్‌లోనే అతడి అంత్యక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించాడు. ఖలిస్థానీ ఉగ్రవాది భింద్రన్‌వాలేకు లఖ్‌బీర్ సమీప బంధువు. ఇటీవల అతడికి చెందిన భూమిని స్వాధీనం చేసుకోవాలని మొహాలీలోని ఎన్ఐఏ న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. 2021లో ఫాజిల్కా జిల్లా జలాలబాద్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సమీపంలో జరిగిన పేలుడుకు




సంబంధించి ఇతడిపై కేసు నమోదైంది 1984లో ప్రారంభమైన ఐఎస్‌వైఎఫ్ సంస్థ కెనడా, యూకేలో చురుగ్గా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. అమెరికా విదేశాంగశాఖ దీనిని ఉగ్రసంస్థగా ప్రకటించింది. 2002లో పోటా చట్టం కింద భారత్ దీనిపై నిషేధం విధించింది. ఉగ్రసంస్థ లష్కరేతో దీనికి సంబంధాలున్నాయి. చాలా దేశాలు దీనిపై నిషేధం విధించడంతో సిఖ్ ఫెడరేషన్‌గా పేరు మార్చుకొంది. పంజాబ్‌లో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేందుకు రోడే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో కలిసి పనిచేశాడు. గతంలో పంజాబ్‌లో చోటు చేసుకొన్న పలు టిఫిన్ బాంబు ఘటనల్లో రోడే హస్తం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. పంజాబ్‌లో స్వాధీనం చేసుకున్న ఆర్టీఎక్స్, టిఫిన్ బాంబులకు సంబంధించిన కేసులో ఇతడి సోదరుడు జస్‌బీర్ సింగ్‌ను కూడా గతంలో పోలీసులు అరెస్టు చేశారు. 2020లో శౌర్యచక్ర గ్రహీత బల్వీందర్ సింగ్ హత్య లఖ్‌బీర్ సూచనలతోనే జరిగింది. పంజాబ్‌లో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నరని రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ సెల్ ఈ ఏడాది రోడేతో పాటు మరో ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసింది. ఇక పాక్‌లో నక్కిన చాలా మంది ఉగ్రవాదులు ఇటీవల హఠాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. మే నెలలో ఖలిస్థానీ కమాండో ఫోర్స్ అధినేత పరంజీత్ సింగ్ పన్వార్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు లాహోర్‌లో కాల్చిచంపారు.


Kabul
Isfahan
Farah
Karachi
Muscat
Oman
Yemen
Yangon
తుఫాన్ సన్నద్ధత ఇలాగేనా..?
ముంచేసే ముందు రోజు రైతులు గుర్తొచ్చారా..?
* నవంబరు 23 నుంచే వాతావరణ శాఖ హెచ్చరికలు
* ఏమాత్రం పట్టించుకోని జగన్ సర్కార్
* వర్షాల భయంతో ధాన్యం తెగనమ్ముకున్న రైతులు
* ఇప్పుడు సహాయక చర్యలంటూ జగన్ రెడ్డి నాటకాలు